RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 50, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 22 - మే - 2026, వెల రూ.5/-

## ఇరాన్‌ను గట్టిగా దెబ్బతీశాం.. అవసరమైతే మళ్లీ కొడతాం: ట్రంప్




యూఎస్ కోస్ట్ గార్డ్ అకాడమీ స్నాతకోత్సవంలో పాల్గొన్న డొనాల్డ్ ట్రంప్

ఇరాన్‌ను ఇప్పటికే దెబ్బతీశామన్న ట్రంప్.. ఈసారి ఇంకా గట్టిగా కొడతామని వెల్లడి

## ఇరాన్‌తో యుద్ధం: 42 విమానాలు కోల్పోయిన అమెరికా

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికాకు భారీ నష్టం




మొత్తం 42 విమానాలు ధ్వంసం లేదా దెబ్బతిన్నాయని వెల్లడి

యుద్ధం ఖర్చు 29 బిలియన్ డాలర్లకు చేరినట్లు ప్రకటన

అమెరికా కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ నివేదికలో వివరాలు

## టెట్రా ప్యాక్‌లలోని వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

టెట్రా ప్యాక్‌లు సాచెట్లలో మద్యం అమ్మకాలను నిషేధించాలని పిటిషన్




పిటిషన్ దాఖలు చేసిన కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ సంస్థ

పండ్ల రసాలను పోలి ఉండి తప్పుదారి పట్టించేలా ఉందన్న పిటిషనర్


# ఫ్యూచర్ సిటీలో వెంటనే నిర్మాణాలు!

1,500 ఎకరాల్లో ఏర్పాటు

హైదరాబాద్ వెలుపలా జీసీసీలు

ఫ్యూచర్‌సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీసు అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు

హైదరాబాద్: హైదరాబాద్ వెలుపలా



జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)ల ఏర్పాటుకు కంపెనీలకు ప్రోత్సాహం అందించేలా ప్రత్యేక పాలసీ రూపొందించాలని, జిల్లాలకూ ఐటీ వెలుగులు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు, పెట్టుబడిదారులకు సహకరించేందుకు ‘ మిగతా.. 2లో

## ఉక్కపోత... ప్రజలు ఉక్కిరిబికి

రాష్ట్రమంతటా ఠారెత్తిస్తున్న ఎండలు





ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిసినట్లు వాతావరణం హడలెత్తిస్తోంది

పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత

11 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా..

నాలుగు రోజులపాటు ఇదే పరిస్థితి

అమరావతి: రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిసినట్లు వాతావరణం హడలెత్తిస్తోంది. రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోత ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మిగతా.. 2లో




రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వండి

ఎస్ఏఎస్‌సీఐ కింద అదనపు సాయం అందించండి

2లో

సాస్కీ కింద రూ.5వేల కోట్లు అందించండి

విద్యారంగ రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించండి

## కొయ్యగూడెం బ్లాక్--3ని సింగరేణికి అప్పగించండి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి భట్టి విజ్ఞప్తి

‘బొగ్గు గ్యాసిఫికేషన్’ప్రాజెక్టులను చేపట్టేందుకు సంస్థ సిద్ధంగా ఉంది

ప్రీ--మైనింగ్ పనులు పూర్తయిన తాడిచెర్ల కోల్ బ్లాక్--2 మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేసేలా ముందస్తు అనుమతులు మంజూరు చేయాలి

న్యూఢిల్లీ: సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, రాష్ట్ర విద్యుత్ అవసరాలే



లక్ష్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డితో సమావేశమయ్యారు. కోల్ ఇండియా తరహాలోనే సింగరేణిలోనూ మిగతా..2లో

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి

## స్వర్ణాంధ్ర 2047 విజన్ కూడా అమలు చేశాం

హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తయారు చేయటమే లక్ష్యం: చంద్రబాబునాయుడు

హింసలేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని బోధిస్తున్నారన్న సీఎం

గ్రామాల నుంచి కొలంబియా వరకు అనిశ్చితి నెలకొంటే చర్చల ద్వారా మార్పులు తెచ్చినట్లు వెల్లడి




అమరావతి: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పని చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ రవి శంకర్ గురూజీ జన్మదినోత్సవంతో పాటు




## కువైట్‌లోని తెలుగు మహిళకు అండగా ప్రభుత్వం..

సురక్షితంగా రప్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

కువైట్‌లో వేధింపులకు గురవుతున్న తిరుపతి జిల్లా మహిళ

సెల్ఫీ వీడియో ద్వారా ప్రభుత్వానికి సాయం కోసం విజ్ఞప్తి

తక్షణం స్పందించి రప్పించాలని ఆదేశించిన సీఎం చంద్రబాబు.

భారత రాయబార కార్యాలయంతో ఏపీఎన్ఆర్టీ సంప్రదింపులు

ఘటనకు బాధ్యులైన ఏజెంట్లపై విచారణకు సీఎం ఆదేశం

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు కేంద్రం పచ్చజెండా




ప్యాకేజీ-1లో గిర్మాపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు..

ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి తంగడ్‌పల్లి వరకు..

2 ప్యాకేజీలతో బిడ్ల దాఖలుకు టెండర్ల ఆహ్వానం

హైదరాబాద్: ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగం పనులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ రహదారి పనులను 5 నుంచి 2 ప్యాకేజీలకు కుదించి బుధవారం తాజా టెండర్ నోటిఫికేషన్ జారీచేసింది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేని మిగతా..2లో

## తనిఖీ కమిటీలలో బాధితులను భాగస్వామ్యం చేయాలి

గోస్తనీ నది కాలుష్యంపై అత్యవసర పరిస్థితిగా గుర్తింపు

: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

కాలుష్య పరిశ్రమలపై కఠిన చర్యలు తప్పవు

శబ్ద కాలుష్య నిబంధనలు అందరికీ వర్తిస్తాయి

నెల్లూరు ‘వైట్ కేటగిరి’ పరిశ్రమల కాలుష్యంపై విచారణకు ఆదేశం



అమరావతి: దేశ పురోగతికి పరిశ్రమలు ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని, మిగతా..2లో




పగలు బయట తిరగొద్దని ప్రజలకు సూచన

19 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5

25 వరకు వడగాలులు వీస్తాయి: వాతావరణశాఖ

హైదరాబాద్-న్యూస్‌టుడే, బృందం: భానుడి భగభగలకు రాష్ట్రం అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన మిగతా..2లో

## ఇరాన్‌తో యుద్ధం: 42 విమానాలు కోల్పోయిన అమెరికా

ఢిల్లీ: ఇరాన్‌తో ఇటీవల జరిగిన యుద్ధంలో అమెరికాకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యలో మొత్తం 42 అమెరికా విమానాలు ధ్వంసం కావడం లేదా దెబ్బతినడం జరిగిందని అమెరికా కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ తన నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక ప్రస్తుతం అమెరికా రక్షణ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ధ్వంసమైన వాటిలో అత్యాధునిక యుద్ధ విమానాలు, డ్రోన్లు కూడా ఉన్నాయి. నివేదిక ప్రకారం, నాలుగు ఎఫ్-15ఈ, ఒక ఎఫ్-35ఏ యుద్ధ విమానం, ఏడు కేసీ-135 రీఫ్యూయలింగ్ విమానాలతో పాటు అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు ఉన్నాయి. వీటితో పాటు ఏ-10 థండర్‌బోల్ట్, ఈ-3 సెంట్రీ అవాక్స్ వంటి ఇతర కీలక విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు సీఆర్ఎస్ పేర్కొంది. విమానాల నష్టంతో పాటు ఈ యుద్ధం అమెరికా ఖజానాపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఆపరేషన్ కోసం అయిన ఖర్చు సుమారు 29 బిలియన్ డాలర్లకు చేరనుందని పెంటగాన్ తాత్కాలిక కంట్రోలర్ జూల్స్ డబ్ల్యూ హర్స్ట్ మే 12న అమెరికా పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. దెబ్బతిన్న పరికరాల మరమ్మతులు, కొత్తవాటి కొనుగోలు అంచనాలు పెరగడంతోనే ఈ వ్యయం పెరిగినట్లు ఆయన వివరించారు. అమెరికా కాంగ్రెస్‌కు విధానపరమైన అంశాలపై విశ్లేషణలు అందించే సీఆర్ఎస్, రక్షణ శాఖ మరియు సెంట్రల్ కమాండ్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలు, వార్తల ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా ఈ సైనిక చర్యను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ఇరాన్‌ను గట్టిగా దెబ్బతీశాం.. అవసరమైతే మళ్లీ కొడతాం: ట్రంప్

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అణ్వాయుధాన్ని సంపాదించుకోవాలనే టెహ్రాన్ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. నిన్న కనెక్టికట్‌లోని న్యూ లండన్‌లో ఉన్న యూఎస్ కోస్ట్ గార్డ్ అకాడమీ 2026 బ్యాచ్ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. "ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేసుకోనివ్వం. ఇది చాలా సులభమైన విషయం. వారు దాన్ని తయారు చేయలేరు. అయితే, వాళ్లు ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు. తమ ప్రభుత్వం ఇరాన్‌ను ఇప్పటికే ఆంక్షలతో గట్టిగా దెబ్బతీసిందని, అవసరమైతే మరింత కఠినంగా వ్యవహరించాల్సి రావొచ్చని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన చమురు నౌకలను సీజ్ చేయడంలో కోస్ట్ గార్డ్ కీలక పాత్ర పోషించిందని, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో వారి భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రశంసించారు.

తన రాజకీయ, ఆర్థిక విధానాలను సమర్థించుకున్న ట్రంప్

ఈ ప్రసంగంలో ట్రంప్ తన రాజకీయ, ఆర్థిక విధానాలను కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న సరిహద్దు విధానాలను విమర్శిస్తూ, తన పాలనలో చరిత్రలోనే అత్యంత పటిష్టమైన సరిహద్దును ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. అమెరికా ప్రస్తుతం ప్రపంచంలోనే 'హాటెస్ట్ కంట్రీ' అని అభివర్ణించారు. తాను విధించిన టారిఫ్‌ల వల్ల సెమీకండక్టర్, ఆటోమొబైల్ పరిశ్రమలు తిరిగి అమెరికాకు వస్తున్నాయని, దేశంలోకి 18 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. కోస్ట్ గార్డ్ సేవలపై ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కోస్ట్ గార్డ్ కీలక పాత్ర పోషిస్తోందని, సముద్ర మార్గంలో 'ఉక్కు గోడ' (వాల్ ఆఫ్ స్టీల్)లా నిలుస్తోందని అన్నారు. గడిచిన ఏడాదిలో 5,200 మంది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. కోస్ట్ గార్డ్ మౌలిక సదుపాయాల బలోపేతానికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని, కొత్త కట్టర్లు, హెలికాప్టర్లతో పాటు ఆర్కిటిక్ ప్రాంతం కోసం ఐస్‌బ్రేకర్లను నిర్మిస్తున్నామని ప్రకటించారు. రష్యా వద్ద 48 ఐస్‌బ్రేకర్లు ఉంటే, అమెరికా వద్ద ఒక పాతది మాత్రమే ఉందని, తాము మొత్తం 11 నిర్మిస్తున్నామని వివరించారు. ఈ అకాడమీలో రెండవసారి స్నాతకోత్సవ ప్రసంగం చేసిన మొదటి అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచారు. ప్రసంగం మధ్యలో పలువురు క్యాడెట్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "మీరు పోరాడండి, గెలవండి" అంటూ క్యాడెట్లలో స్ఫూర్తి నింపారు.

## టెట్రా ప్యాక్‌లలోని వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: టెట్రా ప్యాక్‌లు, సాచెట్ల వంటి గుర్తించలేని ప్యాకేజీలలో మద్యం అమ్మకాలను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రం స్పందనను కోరింది. ఇటువంటి ప్యాకేజింగ్ వినియోగదారులను తప్పుదోవ పట్టించి, మైనర్ల మద్యపానాన్ని ప్రోత్సహించగలదని పిటిషన్‌దారు పేర్కొన్నారు. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ అనే లాభాపేక్షలేని సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం కేంద్రానికి, పలు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖలకు నోటీసులు జారీ చేసింది. టెట్రా ప్యాక్, సాచెట్లలో వోడ్కా విక్రయాలు వినియోగదారులను తప్పుదారి పట్టిస్తాయని, మైనర్లను మద్యం వైపు ప్రోత్సహించే అవకాశం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ సంస్థ తరఫున లాయర్ విపిన్ నాయర్ వాదనలు వినిపిస్తూ, అలాంటి అనేక మద్యం ఉత్పత్తుల ప్యాకింగ్‌పై సరైన హెచ్చరికలు ఉండటం లేదని కోర్టుకు తెలిపారు. అవి పండ్ల రసాలను పోలి ఉండేలా ప్యాక్ చేస్తున్న సందర్భాలు ఉన్నట్లు తెలిపారు. అలాంటి ప్యాకేజీలలో మద్యం అమ్మకాలను నిషేధిస్తూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానాన్ని రూపొందించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు ఈ అభ్యర్థనను పరిశీలించింది. ప్యాకింగ్ తప్పుదోవ పట్టించేలా ఉందంటూ కేంద్రం, రాష్ట్రాల్లోని ఎక్సైజ్ విభాగాలకు నోటీసులు జారీ చేసింది.

## కువైట్‌లోని తెలుగు మహిళకు అండగా ప్రభుత్వం.. సురక్షితంగా రప్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి: కువైట్‌లో వేధింపులకు గురవుతూ, స్వదేశానికి రాలేక ఇబ్బంది పడుతున్న తిరుపతి జిల్లా మహిళ భాగ్యవతి విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించారు. ఆమెను వీలైనంత త్వరగా, సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే, తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి నిమిత్తం ఈ ఏడాది ఫిబ్రవరిలో కువైట్ వెళ్లారు. అక్కడ గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న ఆమెను యజమానులు శారీరకంగా, మానసికంగా తీవ్రంగా వేధిస్తున్నారని, తిరిగి పంపించమని అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ఆమె సెల్ఫీ వీడియో ద్వారా తన ఆవేదనను తెలియజేశారు. ఈ వీడియో సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు, ఏపీ ప్రవాసాంధ్రుల సంస్థ (ఏపీఎన్ఆర్టీ) ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఏపీఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి, భాగ్యవతిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ ఘటనకు కారణమైన ఏజెంట్ల పాత్రపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు, తిరుపతి జిల్లా యంత్రాంగం, స్థానిక పోలీసులు భాగ్యవతి కుటుంబ సభ్యులతో నిరంతరం మాట్లాడుతూ వారికి ధైర్యం చెబుతున్నారు. ఆమె సురక్షితంగా తిరిగి వచ్చేవరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు.

## రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వండి

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, విద్యారంగ రూపాంతరమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కీలక భేటీ జరిపారు. రాష్ట్రంలో మౌలిక వసతుల విస్తరణ, మానవ వనరుల అభివృద్ధికి కేంద్రం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఆయన వినతిపత్రాలు సమర్పించారు.

'సాస్కీ'పథకం కింద....

రాష్ట్రంలో కొనసాగుతున్న మూలధన వ్యయాలు, సంక్షేమ పథకాలకు మద్దతుగా 'సాస్కీ'(ఎస్ఏఎస్‌సీఐ) పథకం కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికిగానూ ఇప్పటికే కేంద్రం రూ.4,208 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.30,000 కోట్లతో భారీ ప్రణాళికను రూపొందించిందని భట్టి పేర్కొన్నారు. ఏడీబీ సహకారంతో రూ.4,049.11 కోట్లు, ఏఐఐబీ సహకారంతో రూ.4,903.44 కోట్ల వ్యయంతో చేపట్టే విద్యా ప్రాజెక్టులకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే, ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం వెంట ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ప్లానింగ్ సెక్రటరీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

## కొయ్యగూడెం బ్లాక్--3ని సింగరేణికి అప్పగించండి

మొదటి పేజి తరువాయి

కోల్ ఇండియా తరహాలోనే సింగరేణిలోనూ ఆధునిక సాంకేతికతతో 'బొగ్గు గ్యాసిఫికేషన్'ప్రాజెక్టులను చేపట్టేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమైన కొయ్యగూడెం బ్లాక్--3 గత వేలంలో కేటాయించినా నాలుగేళ్లుగా పనులు ప్రారంభం కాలేదని, కాబట్టి దాన్ని సింగరేణికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రీ--మైనింగ్ పనులు పూర్తయిన తాడిచెర్ల కోల్ బ్లాక్--2 మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేసేలా ముందస్తు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలపై త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీలో వెంటనే నిర్మాణాలు!

మొదటి పేజి తరువాయి



ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక ఏజెన్సీని ప్రారంభించాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... "ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలి. కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాల్లో ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా 1,500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించండి. డేటా సిటీ కోసం ఎస్టీపీలలో శుద్ధి చేసిన నీటిని తీసుకోవాలి. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, విజయవాడ-హైదరాబాద్ హైవేల వెంట జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. వాటి ఏర్పాటుకు ఆయా నగరాల ప్రధాన రహదారుల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించండి. భారత్ ఫ్యూచర్ సిటీ(బీఎఫ్‌సీ)లో ప్రపంచస్థాయి మౌలిక వసతులతోపాటు పర్యావరణహిత నెట్-జీరో విధానాలను అమలు చేయాలి. ఏఐ, హెల్త్ సిటీలు, ఇండస్ట్రియల్ కారిడార్ పనులను వేగవంతం చేయాలి. ప్రతిపాదిత ఏఐ సిటీ పనులను వెంటనే ప్రారంభించండి. అందులో మౌలిక వసతుల కల్పన ప్రపంచ స్థాయిలో ఉండేలా అంతర్జాతీయ నగరాలను అధ్యయనం చేయండి. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసిన తర్వాతే భూకేటాయింపులు చేపట్టండి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన ఐదు ప్రాంతీయ వైద్య పర్యాటక కేంద్రాల్లో ఒకదాన్ని ఫ్యూచర్ సిటీలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేసేలా కేంద్రంతో చర్చించండి. అవసరమైతే ప్రధాని మోదీతో నేను మాట్లాడతా. ఫ్యూచర్ సిటీలోని పారిశ్రామికవాడలో వివిధ కంపెనీల ప్రాంగణాల్లో త్వరలో భూమిపూజలు చేయడానికి అవసరమైన పనులు చేపట్టాలి. ఇక్కడ స్థాపించే కంపెనీలన్నీ యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపు కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడాలి. ఫ్యూచర్‌సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీసు అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించనున్నాం. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను రప్పించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ఒక ప్రత్యేక ఏజెన్సీ ప్రారంభించాలి. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు, సేవలు అందించేందుకు ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలి. దీనికి గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించే అంశాన్ని పరిశీలించాలి. ఐటీ, పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో ఉండే ఇన్వెస్ట్ తెలంగాణ ఏజెన్సీలోకి విద్యుత్, ఆర్థిక వంటి శాఖల అధికారులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉండాలి. ఈ ఏజెన్సీ విధివిధానాల రూపకల్పనకు ముందు తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయండి. ఇతర రాష్ట్రాల్లోనూ అమలులో ఉన్న ఉత్తమ విధానాలను తీసుకోండి" అని సూచించారు. అలాగే... రానున్న మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు టీ-ఫైబర్ ఇంటర్నెట్‌ను వినియోగించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే టీ-ఫైబర్‌కు మారిన ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.54 కోట్ల ఆర్డర్లు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ వీసీఅండ్ఎండీ శశాంక, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి

మొదటి పేజి తరువాయి

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కేవలం ఓ ముఖ్యమంత్రిగానే ఇక్కడికి రాలేదని, ఓ భారతీయుడిగా, గురూజీ బోధనల్ని అనుసరిస్తున్న వ్యక్తిగా ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. ఆయన కేవలం ఓ ఆధ్యాత్మికతను బోధించే ఓ గురువు మాత్రమే కాదని, శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని కొనియాడారు. ప్రాచీన భారతీయ విజ్ఞానానికి ఆధునిక ప్రపంచానికి వారధిగా శ్రీరవిశంకర్ గురూజీ వ్యవహరిస్తున్నారుని అన్నారు. హింసలేని సమాజం-ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్పసేవ చేస్తున్నారని కితాబిచ్చారు. యుద్ధాలతో శాంతికి దూరమైన సమాజాన్ని, అనిశ్చితి నుంచి బయటపడేసేలా మానవత్వం అనే అత్యుత్తమ మార్గాన్ని ఆయన ఎంచుకున్నారని కొనియాడారు. యుద్ధక్షేత్రాల నుంచి ట్రాన్స్ ఫర్మేటివ్ పవర్, డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ అనే విధానాలను అనుసరించారని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకూ, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకూ చర్చలు అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మికవేత్త శ్రీ రవిశంకర్ గురూజీ అన్నారు.

45 ఏళ్లక్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ బెటర్ వరల్డ్ అనే విజన్ తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజునవేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ను ఆయన అభినందించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీలు రోజువారీ జీవితంలో చాలా ప్రభావాన్ని చూపిస్తున్నాయని వెల్లడించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు కూడా తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందని అన్నారు. గ్యాస్, ఇంధనం లాంటి వనరుల మార్కెట్ లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని తెలిపారు. ఈ సమయంలో ఒత్తిడిని ఎదుర్కొని సమర్థంగా జీవించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలోనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ లాంటి సమర్ధవంతమైన నేత దేశానికి నేతృత్వం వహిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రగామిగా మారుతుందని జోస్యం చెప్పారు. వేల ఏళ్ల క్రితం వరకూ మానవాళిని నడిపించిన నేల ఇది. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించిన దేశం మనదని పేర్కొన్నారు. ఆధునిక జీవనంలో శాంతిని సాధించేలా శ్రీ రవిశంకర్ గురూజీ తన బోధనలతో ప్రభావితం చేశారని, సంస్కృతితో మిళితమైన ఆధునికత, విలువలతో కూడిన జీవనం లాంటి ఎన్నో అంశాల ద్వారా తన బోధనల్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మేం కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా తరగతులు నిర్వహించామని గుర్తు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వెలసిన నేల నుంచి తాను వచ్చానని, ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైన తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటారని అన్నారు. శ్రీశైలం, ఆహోబిలం, అన్నవరం, సింహాచలం లాంటి అధ్యాత్మిక క్షేత్రాలు నిండిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో నిర్మిస్తున్నామని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి, టెక్నాలజీ మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మార్చటమేననేది తన భావన అన్నారు. ప్రతీ పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనందంగా జీవించాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యం కూడా అన్నారు.

ఏపీలోని ప్రతీ పౌరుడికీ అత్యుత్తమ జీవన ప్రమాణాలు కల్పించేలా సంకల్పం తీసుకున్నామని చంద్రబాబునాయుడు అన్నారు. అందుకే పీ4 లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ కూడా అమలు చేశామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తయారు చేయటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో ఏపీని గ్లోబల్ ఎకానమీలో ఓ కీలకమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అదే సమయంలో ఎలాంటి ఒత్తిడిలేని సమాజాన్ని కూడా తీసుకురావాలని పేర్కొన్నారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అవసరమని పేర్కొన్నారు. దీనికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు ఏపీలో పనిచేయాలని కోరారు.

## తనిఖీ కమిటీలలో బాధితులను భాగస్వామ్యం చేయాలి

మొదటి పేజి తరువాయి

కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) కేవలం నివేదికలకే పరిమితం కావొద్దని ఆయన అధికారులను ఆదేశించారు. నిన్న మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీసీబీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తనిఖీ ప్రక్రియలో పారదర్శకత కోసం బాధితులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. శబ్ద కాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిశ్రమలు, సంస్థలు, ప్రార్థనా మందిరాలతో సహా ప్రతీ ఒక్కరూ పాటించాల్సిందేనని, ఎవరికీ మినహాయింపులు లేవని తేల్చిచెప్పారు. కొన్ని పరిశ్రమలు చట్ట ప్రకారం గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోస్తనీ నది తీవ్రంగా కాలుష్యమైందని, అక్కడ పర్యావరణ అత్యవసర పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నదిలో వ్యర్థాలు వదులుతున్న పరిశ్రమలను డ్రోన్లు, వీడియో కెమెరాల ద్వారా గుర్తించి బాధ్యులను చేయాలన్నారు. నెల్లూరు జిల్లాలో 'వైట్ కేటగిరి' కింద నమోదైన కొన్ని పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయన్న ఫిర్యాదులపై విచారణ జరపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 13 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేటాయించిన రూ.400 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. పీసీబీలో సిబ్బంది కొరతపై అధికారులు ప్రస్తావించగా, నియామకాల ఫైలును వెంటనే ముందుకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## తెలంగాణపై భానుడి ప్రతాపం

మొదటి పేజి తరువాయి

అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు హడలెత్తిపోతున్నారు. బుధవారం రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, తర్వాత హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉన్నాయి. అత్యల్పంగా వనపర్తి జిల్లా చిన్నంబావి గ్రామంలో 40.5 డిగ్రీలుంది. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లిన వారు వడదెబ్బకు గురవుతున్నారు. బుధవారం ఒక్కరోజే ఇలా వడదెబ్బ బారిన పడి 11 మంది మృతిచెందారు. వీరిలో రైతులు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

పలుచోట్ల పదేళ్ల రికార్డులు తుడిచేసి..

భానుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేళ్ల మే నెల రికార్డులు తుడిచిపెట్టుకుపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్ల మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 2019 మే 24, 29, 30 తేదీల్లో 46.3 డిగ్రీలుండగా బుధవారం అది చెరిగిపోయి దిలావర్‌పూర్‌లో 46.5 డిగ్రీలు నమోదైంది. అలాగే హనుమకొండలో గత పదేళ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్లు వాతావరణశాఖ తెలిపింది. సాధారణంకన్నా 6.5 డిగ్రీలకు మించి అదనంగా ఉష్ణోగ్రతలుంటే తీవ్ర వడగాలులు, 4.5 డిగ్రీలకు మించి అదనంగా ఉంటే వడగాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ ప్రకటిస్తుంది. గురువారం నుంచి 25 దాకా రాష్ట్రంలో పలుచోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. పగలు ఎండవేడి సమయంలో బయట తిరగరాదని ప్రజలకు సూచించింది. అలాగే ఏపీలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

మరింత ముందుకు నైరుతి..

ఎండల వేడి పెరిగినా నైరుతి రుతుపవనాల రాక ఆశాజనకంగా ఉందని వాతావరణశాఖ తెలిపింది. రాబోయే 3, 4 రోజుల్లో తూర్పు, మధ్య బంగాళాఖాతంలోకి ఇవి ప్రవేశించే అవకాశాలున్నట్లు పేర్కొంది. మరోవైపు భూమికి 900 మీటర్ల ఎత్తులో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితలద్రోణి ఏర్పడింది. దీనికారణంగా తెలంగాణలో అక్కడక్కడ గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశాలూ ఉన్నట్లు తెలిపింది.

ఎండల ధాటికి విగతజీవులై..

ఎండల ధాటికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపురానికి చెందిన రైతు సామ లచ్చిరెడ్డి(58), ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీ శ్రీపతి లక్ష్మి(60), పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చెందిన కనుకుంట్ల కనకయ్య(77), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దివ్యాంగుడు గాజర్ల సతీష్(45), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లికి చెందిన బోడ లింగరాజు(34) మృతిచెందారు. ములుగులో మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య(43), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లికి చెందిన ఉపాధిహామీ కూలీ నేరళ్ల సోమయ్య(75), జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన పల్లాటి భిక్షపతి(65), రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన రైతు లచ్చవ్వ(58), వేములవాడ మండలం ఆరెపల్లికి చెందిన రాజిరెడ్డి(60), ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాయిని పొచ్చన్న(30)లు ప్రాణాలు కోల్పోయారు.

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు కేంద్రం పచ్చజెండా

మొదటి పేజి తరువాయి




రూ.9,362.4 కోట్లతో (సివిల్ పనులు) అభివృద్ధి చేయనుంది. ప్యాకేజీ-1లో సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కి.మీ. మేర పనులు చేపట్టనున్నారు. దీని అంచనా వ్యయం రూ.4,918.71 కోట్లు. ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు 78 కి.మీ. మేర పనులు చేపడతారు. దీని అంచనా వ్యయం రూ.4,443.69 కోట్లు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) రెండు ప్యాకేజీలకు విడివిడిగా టెండర్లు ఆహ్వానించింది. జులై 7వ తేదీ ఉదయం 11 గంటలలోపు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి గడువు విధించింది. జులై 8న సాంకేతిక బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీవోటీ యాన్యుటీ లేదా హైబ్రిడ్ యాన్యుటీ) ప్రాతిపదికన పనులు చేపట్టాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది. డాక్యుమెంటేషన్ కూడా అప్‌లోడ్ చేసింది.

గతేడాది నవంబరు చివరి వారంలో రెండోసారి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు ఐదు ప్యాకేజీలుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచింది. అయితే టెండర్ల ప్రక్రియకు కావాల్సిన డాక్యుమెంటేషన్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోవడంతో ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పనులను రెండు ప్యాకేజీలకు కుదిస్తూ సంస్థ నిర్ణయం తీసుకుంది. అదే నెలలో ఈ రహదారికి 'ఎన్‌హెచ్-161ఏఏ' నంబరును కేటాయించింది. ప్యాకేజీ-1 పరిధిలో 927.84 హెక్టార్లు, ప్యాకేజీ-2లో 886.54 హెక్టార్ల మేర భూసేకరణ చేశారు. 70 శాతానికిపైగా భూసేకరణకు అవార్డులు ప్రకటించారు. మిగతావి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఈ భాగం రహదారి పనుల్లో 44 పెద్ద వంతెనలు, 127 చిన్న వంతెనలు, 4 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 44 అండర్‌పాసులు, 1,262 కల్వర్టులు, 9 టోల్‌ప్లాజాలు ఉంటాయి. ఈ రహదారి మొత్తం 9 ప్రాంతాల్లో ఎన్‌హెచ్, ఎస్‌హెచ్ రహదారులతో అనుసంధానమవుతుంది.

గత రెండేళ్లుగా ఉత్తరభాగం పనులపై ఎన్‌హెచ్ఏఐ ఊరిస్తూ వచ్చింది. 2024 డిసెంబరులో మొదటిసారి 4 వరుసల రహదారికి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వగా, రెండోసారి 2025 నవంబరులో 6 వరుసల రహదారిగా మార్చి మరోసారి టెండర్లు ఆహ్వానించింది. ఈ రెండుసార్లు ఐదు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారు. మూడోసారి రెండు ప్యాకేజీలుగా మార్చి బుధవారం నోటిఫికేషన్ ఇచ్చింది. బిడ్‌లు తెరిచి టెండర్ ఖరారు చేసిన అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎలాంటి అడ్డంకులు లేకపోతే 2029 నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఉక్కపోత... ప్రజలు ఉక్కిరిబికి

మొదటి పేజి తరువాయి



రానున్న నాలుగు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగనుందని.. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు రావొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఎండల తీవ్రత మరింత పెరగనున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ వేసవిలో ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు నమోదైంది. ఈ వేసవిలో ఇదే అత్యధికం. 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 18 జిల్లాల పరిధిలోని 204 మండలాల్లో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవడం ప్రచండ భానుడి ప్రతాపానికి నిదర్శనం.

300 మండలాల్లో వడగాలులు!

రాష్ట్రంలో పలు జిల్లాల్లో గురువారం 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. 74 మండలాల్లో తీవ్ర వడగాలులు, 232 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరగొచ్చు. విజయనగరం, మార్కాపురం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విశాఖ, పొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, తిరుపతి జిల్లాల్లో 40 నుంచి 43డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. శుక్ర, శనివారాల్లోనూ ఉష్ణోగ్రతలు భారీగా ఉండొచ్చని ఉండొచ్చు.

వడదెబ్బతో ఇద్దరి మృతి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అగ్రహారంలో గీత కార్మికుడు దార్ల కృష్ణ (50) వడదెబ్బతో మృతి చెందాడు. కృష్ణా జిల్లా వణుకూరుకు చెందిన కౌలు రైతు కూనపరెడ్డి రామకృష్ణ (53) పొలం వద్ద వడదెబ్బకు గురై చనిపోయినట్లు రైతులు తెలిపారు.

## ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా బోనకల్

### -చింతకాని మండలాల్లో మెడికల్ షాపుల బంద్ సంపూర్ణం

దేశవ్యాప్త బంద్‌కు భారీ స్పందన -- ఉదయం నుంచి రాత్రి వరకు మూతపడ్డ మెడికల్ షాపులు

కార్పొరేట్ ఫార్మసీల దోపిడీకి వ్యతిరేకంగా కెమిస్టుల ఆందోళన



రాథోడ్, బోనకల్, మే 20 , నేటి శుభోదయ:: ఆన్‌లైన్ ఫార్మసీల అనియంత్రిత కార్యకలాపాలు, కార్పొరేట్ సంస్థల దోపిడీ ధోరణులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన మెడికల్ షాపుల బంద్‌కు బోనకల్, చింతకాని మండలాల్లో విశేష స్పందన లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు మండలాల పరిధిలోని గ్రామాల్లో మెడికల్ షాపులు పూర్తిగా మూతపడగా, స్థానిక కెమిస్టులు దేశవ్యాప్త బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బోనకల్--చింతకాని మెడికల్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీల పెరుగుదల వల్ల సంప్రదాయ ఔషధ పంపిణీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ డిస్కౌంట్‌ల పేరుతో కార్పొరేట్ సంస్థలు ప్రజలను ఆకర్షిస్తూ చిన్న, మధ్య తరహా మెడికల్ షాపుల మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే నాణ్యత లేని మందుల విక్రయాలు, నియంత్రణలేని ఔషధ సరఫరా ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతోందని, యువతను డ్రగ్స్ బారిన పడేలా చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపించారు. ఆన్‌లైన్ ఫార్మసీల అక్రమ నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రత్యేకంగా 28-08-2018న జారీ చేసిన జి.ఎస్.ఆర్ 817(ఈ) నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ బంద్ నిర్వహించినట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలకు 24 గంటలు సేవలందిస్తున్న చిన్న కెమిస్టుల వ్యాపారాలను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.దేశవ్యాప్త పిలుపులో భాగంగా బోనకల్, చింతకాని మండలాల పరిధిలోని మెడికల్ అసోసియేషన్ సభ్యులంతా ఐక్యంగా పాల్గొని తమ షాపులను పూర్తిగా మూసివేసి నిరసన తెలిపారు. ఈ బంద్‌కు ప్రజలు కూడా సహకరించినట్లు సంఘ నాయకులు పేర్కొన్నారు.

## నిరంతర విద్యాసేవకు దక్కిన గౌరవం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతి నిధి) : ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా 'రాష్ట్ర ప్రభుత్వ అవార్డు' అందుకున్న ఉపాధ్యాయుడు నిజామాబాధ్ జిల్లా తాళ్ల రామడుగు ప్రాథమిక పాఠశాల విధుల పట్ల అంకితభావం, విద్యార్థుల భవిష్యత్తు పై ఉన్న బాధ్యతతో తన సుదీర్ఘ సర్వీసులో ఒక్క రోజు కూడా పాఠశాలకు గైర్హాజరు (అబ్సెంట్) కాకుండా రికార్డు సృష్టించిన స్థానిక తాళ్ల రామడుగు గ్రామం ఉపాధ్యాయులు శ్రీ పారేడి నిఖిల్ కుమార్ గారిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించింది. మొన్న దశరథి ఆడిటోరియం హైదరాబాద్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రుల చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. సాధారణంగా వ్యక్తిగత పనులు, అనారోగ్యం వంటి కారణాలతో ఉద్యోగులు సెలవులు పెట్టడం సహజం. కానీ, శ్రీ పారేడి నిఖిల్ కుమార్ గారు మాత్రం విద్యార్థుల చదువు నష్టపోకూడదనే ఏకైక లక్ష్యంతో, ఎలాంటి పరిస్థితుల్లోనూ పాఠశాలకు అప్సెంట్ కాకుండా విధులకు హాజరై అందరికీ ఆదర్శంగా నిలిచారు.



కేవలం హాజరులోనే కాకుండా, పాఠశాల అభివృద్ధిలో, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన పోషించిన పాత్ర అనన్యం.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రీ పారేడి నిఖిల్ కుమార్ మాట్లాడుతూ:"ప్రభుత్వం నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది. విద్యార్థులకు పాఠాలు చెప్పడం నా బాధ్యతగా కాకుండా నా శ్వాసగా భావించాను. నేను బడికి రాకపోతే నా పిల్లలు చదువులో వెనుకబడిపోతారనే ఆలోచనే నన్ను ప్రతిరోజూ బడి వైపు నడిపించింది. ఈ గుర్తింపు నా బాధ్యతను మరింత పెంచింది. ఈ అవార్డును నా విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నాను" అని భావోద్వేగంతో పంచుకున్నారు.ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు సాధించిన సదరు ఉపాధ్యాయుడిని గ్రామ వీడీసీ పెద్దలు ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో ఇలాంటి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు ఉండటం మన ఊరి పాఠశాల కు గర్వకారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో వీడీసీ సభ్యులు బాకారం రవి, దేవర మహేష్, పెండ్లి రాజు, ఇజప చిన్న రమేష్, మరియు నక్క రాజేందర్, కుందేళ్ల శ్రీనివాస్, బాకారం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తాళ్ల రామడుగు లో ఘనంగా 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' ర్యాలీ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) :తాళ్ల రామడుగు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం తాళ్ల రామడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వీర్రా) లో గురువారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది.?ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక సర్పంచ్ గారు అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి గ్రామంలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు.?ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ"ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి" అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 'బడిబాట' ర్యాలీలో విద్యార్థులు విద్యా ప్రాముఖ్యతను తెలిపే నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పైప్ లైన్ లీకేజీ పై శాశ్వత పరిష్కారం చేపట్టాలి..

వారంలోపు సమస్య పరిష్కారం కావాలి.. గంజ్ కమాన్ వద్ద డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి.. కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ :మిర్చి కాంపౌండ్ కు వెళ్లే దారిలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ పై శాశ్వత పరిష్కారం చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు.నగరంలోని మార్వాడి గల్లీ,మిర్చి కాంపౌండ్ వద్ద లీకైన పైప్ లైన్ ను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత మూడు రోజులుగా మంచినీటి పైప్ లైన్ లీకేజీకి గురైందని,దీంతో మురికి నీరు కలుషితమై నల్లాల్లోకి వస్తున్నాయన్నారు.మూడు రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్పందించకపోవడం తగదన్నారు.ఏళ్లుగా ఉన్న పాత లైన్ ను సర్వే



చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలన్నారు.నూతన పైప్ లైన్ వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు సైతం కార్పొరేటర్లకు,ప్రజలకు జవాబుదారులుగా ఉండాలన్నారు.అలాగే మిర్చి కాంపౌండ్ లో చేతిపంపులను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ప్రధానంగా గంజ్ కమాన్ వద్ద గత కొన్ని రోజులుగా నెలకొన్న డ్రైనేజీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఎమ్మెల్యే చెప్పారు.టెండర్లు పూర్తయిన పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్టులో వేయాలన్నారు.వచ్చే మూడు రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ బంటు ప్రీతి ప్రవీణ్,కార్పొరేషన్ ఏఈ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

## ఆసరాగా హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ : తోండాకూర్ గ్రామంలో ఇటీవల దోర్నాల విజయ మరణించడంతో వారి కుటుంబం అనాధలుగా మారారు.వారి కుటుంబానికి తోండాకూర్ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ తరపున ఆ కుటుంబానికి ఆర్థిక సాయంగా 30145 వేల రూపాయలు తొండాకూర్ గ్రామస్తులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి గంగాధర్,ఉపసర్పంచ్ మజారుద్దీన్,మాజీ సర్పంచ్ దేవన్న,వార్డు సభ్యులు యజస్,బాబు,ముత్తేన్న,గ్రామ విడిసి సభ్యులు సాయన్న,మల్కన్న,భూమేష్,గ్రామస్తులు ముత్యం,సతీష్,విజయ్,వై.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ గ్రూప్ ద్వారా ఆ కుటుంబానికి సాయం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయ::భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 30వ వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ......సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు ఎల్లప్పుడు యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అద్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, వక్కంతుల సాగర్, కూరాకుల కోటేశ్వరరావు, శేషయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తప్పవు

:ఏడీఏ కరుణశ్రీ.



ఏన్కూరు, నేటి శుభోదయ::నకిలీ విత్తనాలు ఆమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ కరుణశ్రీ అన్నారు. ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ, మేడిపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని , నకిలీ గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు వాడొద్దని రైతులకు సూచించారు. అలాంటి విత్తనాలతో పంటకు ముప్పు ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు



విక్రయాలనుఅరికట్టడంలో గ్రామస్తులు, రైతులు, సర్పంచులు ప్రధాన బాధ్యత వహించాలని ఆమె కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి సమాచారం తెలిసిన వెంటనే వ్యవసాయ అధికారిక తెలియజేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా పంట అవశేషాలు కాల్చవద్దని ఫార్మర్ రిజిస్టర్ త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు, ఏ ఈవోలు లహరి, కరుణాకర్, అశోక్ ,రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ఐడీఓసీ కార్యాలయంలోని

వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 21,నేటి శుభోదయ) ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈరోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పని సరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు . ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్‌లో ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

-నగర సిపి సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ

-మిల్స్ కాలనీ సీఐ గా కర్రె స్వామి




వరంగల్ ప్రతినిధి : మే 21 నేటి (శుభోదయ) : వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ కమిషనరేట్‌కి కొత్తగా వచ్చిన కె.స్వామిని మీల్స్ కాలనీ సీఐగా నియమించారు.వరంగల్ మహా నగరంలోని అజంజాహి మిల్స్ కాలనీ సీఐ గా కర్రె స్వామి గురువారం విధుల్లో చేరి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా తనదైన శైలిలో విధులు నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకున్న కర్రె స్వామి తాజా జోనల్ బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఆయన వరంగల్ పరిధిలోని ప్రతిష్టాత్మక ఆజంజాహీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ పారదర్శకమైన పోలీసింగ్ అందించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వపై ఉక్కుపాదం మోపుతామని ఎక్కడైనా ఎలాంటి చర్యలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువత గంజాయి మత్తులో ఉన్న సేవించిన ఆకతాయిలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు."నేరాల నియంత్రణలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన రాకతో స్థానికంగా నేరస్తుల ఆటకట్టించడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతారని స్థానికులు భావిస్తున్నారు.

## వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

నివాళులు అర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి

కిషన్ నాయక్ కౌన్సిలర్లు



వికారాబాద్ మే 22నేటి శుభోదయ: వికారాబాద్ పట్టణంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సూచనల మేరకు నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని తెలిపారు. ప్రతి భారతీయుడు హింసకు దూరంగా ఉండి శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. "సమైక్యతే మన శక్తి -- శాంతియుత భారతమే మన లక్ష్యం" అనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, కౌన్సిలర్లు మున్నూరు శ్రీకాంత్, నాగరాజు, రాకేష్, వినోద్, అశోక్, రామకృష్ణ రెడ్డి, నాయకులు ఇమ్మానుయేలు, మిద్దె రాములు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నాం

-బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ :గురువారం భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,వినాయక నగర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.వీరితో పాటుగా నగేష్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నగేష్ రెడ్డి,బొబ్బిలి రామకృష్ణ చేతుల మీదుగా పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హొందాన్,మేయర్ ఉమారాణి హాజరు కావడం జరిగిందిఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....మే 21 మన దేశ చరిత్రలో ఒక అత్యంత విషాదకరమైన రోజు.భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి నడిపించిన మహానాయకుడు,'భారత రత్న',మన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి.దేశం కోసం తన ప్రాణాలనే అర్పించిన ఆ అమరవీరుడికి ఈ సందర్భంగా మనం ఘన నివాళులు అర్పిస్తున్నాము.రాజీవ్ గాంధీ కేవలం 40 ఏళ్ల వయసులోనే దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టి,భారతదేశ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు.ఆయనది యువ రక్తం,ఆధునిక ఆలోచనలు.ఈ రోజు మనం వాడుతున్న స్మార్ట్‌ఫోన్లు,కంప్యూటర్లు,ఇంటర్నెట్... వీటన్నింటికీ పునాది వేసింది రాజీవ్ గాంధీ.ఆయనే భారతదేశంలో "సమాచార సాంకేతిక విప్లవాన్ని" (ఐ టి రెవల్యూషన్)తీసుకొచ్చారు.నాటి ఆయన దూరదృష్టి వల్లే ఈ రోజు భారతీయ యువత ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచింది.అంతేకాదు,యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం ఉండాలని,ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత కూడా ఆయనదే.పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు స్వయంప్రతిపత్తిని,అధికారాలను కట్టబెట్టారు.దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో,ఉగ్రవాదం రూపంలో ఆయనను మనం కోల్పోయాం.ఆయన మరణం దేశానికి తీరని లోటు.అందుకే,రాజీవ్ గాంధీ బలిదానానికి గుర్తుగా ప్రతి ఏటా మే 21ని మనం"జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం"(యాంటీ టెర్రరిజం)గా జరుపుకుంటున్నాం.హింస,ఉగ్రవాదం వల్ల సమాజానికి నష్టమే తప్ప లాభం లేదని చాటిచెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం.అలాగే రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం జిల్లా మీదుగా రాజీవ్ సద్భావన యాత్ర,రాజీవ్ సంస్మరణ జ్యోతీ యాత్రా తమిళనాడు నుండి ఢిల్లీ వెళ్లే క్రమంలో జిల్లాలో కూడా అట్టహాసంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ రోజు కాంగ్రెస్ భవన్‌లో మనం కేవలం ఆయనను స్మరించుకోవడమే కాదు...ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేయాలి.శాంతి,ఐక్యత,ఆధునిక సాంకేతికతతో కూడిన భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవస్తలం,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తారా చాంద్,కౌడపు శరత్,వేంపల్లి రత్నాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్,కంజర్ రవి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్సీ అధ్యక్షులు లింగం,జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్ తెడ్డు సృజిల్ బాబు,మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి,సీనియర్ నాయకులు మీసాల సుధాకర్,జావీద్ అక్రమ్,నగర కాంగ్రెస్ కోశాధికారి సకినాల శివ ప్రసాద్,రాజ్ గగన్,జెండా గుడి చైర్మన్ లవంగ ప్రమోద్,అవిన్,సంగెం సాయిలు,పోలా ఉష,అపర్ణ,స్వప్న,బంటు బలరాం,రాజేంద్ర ప్రసాద్,రాజేందర్,గోవర్ధన్,అష్రఫ్,ఆదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపల్లి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం రాజు ఆధ్వర్యంలో.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి అర్పించారు ప్రధానమంత్రిగా దేశాన్ని సాంకేతికంగా ఎంతో ముందుకు నడిపిన ప్రజలలో తనదైన ముద్ర వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, చిన్న తుప్పర గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ కుమార్ యాదవ్, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కావాలి దశరథ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్తపల్లి సిద్ధులు గౌడ్, అన్వర్ ఖాన్, గాజులపల్లి నరసింహ, మహమ్మద్ జావిద్ పటేల్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది

## దివంగత మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దివంగత మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 35 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహానేత రాజీవ్ గాంధీ గారని వారి ఆశయాల కొరకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావిద్, ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్, గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, పాండు నాయక్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములగాసి అంజయ్య ముదిరాజ్, మహమ్మద్ ముస్తాక్ ఖాద్రీ, మమ్మద్ హుస్మాన్, మొహమ్మద్ జిబ్రాన్, కటికల మైసయ్య ముదిరాజ్, దుంపల ప్రకాష్, ఏపూరి నరసింహ, ముచ్చింతల శ్రీనివాస్, భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు

## మొహమ్మద్ రషీద్ మియా కూతురు పెళ్లికి హాజరైన కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 21:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో వైట్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మహేశ్వరం గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ మియా కూతురి వివాహానికి హాజరై పెండ్లి కుమారుడు మహమ్మద్ పరాన్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ 10 వ వార్డ్ ఇన్చార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపూరి నరసింహ, మహేశ్వరం గ్రామ పెద్దలు మహమ్మద్ అయూబ్ ఖాన్, మొహమ్మద్ మాజీద్ ఖాన్, తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు


## నూతన ఎంపీడీవో ఎన్ శారదమ్మ ను సన్మానించిన కల్వకోల్ సర్పంచ్ లక్ష్మమ్మ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మహేశ్వరం మండల పరిషత్ అధికారి. ఎంపీడీవో శారదమ్మను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల అమలు తాగునీరు రహదారులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుదలకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు ఎంపీడీవో శారదమ్మ మాట్లాడుతూ.. మండల్ పరిషత్ నుండి తమ వంతు సహకారం గ్రామానికి అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ తెలియజేశారు

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### అలియాబాద్, దేవరయాంజాల్‌లో కాంగ్రెస్ నేతలశ్రద్ధాంజలికార్యక్రమాలు........



శామీర్ పేట, మే 21:మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పలుచోట్ల ఘన నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంతో పాటు శామీర్‌పేట్ మండలం దేవరయాంజాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ శిరీష కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక సాంకేతిక రంగంలో ముందుకు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువతకు ఓటు హక్కు కల్పించడం, కంప్యూటర్ మరియు టెలికాం రంగాల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన నాయకుడిగా గుర్తు చేశారు.అదే విధంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలు దేశ సమగ్రత, అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నాయకుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాజీవ్ గాంధీ సిద్ధాంతాల స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ కాంటం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, కొంగ విఠల్, అబ్బాగౌని భాస్కర్ గౌడ్, కొమ్ము వినోద్, ముద్దం రాఘవరెడ్డి, నాటకారి వెంకటయ్య, గోలిపల్లి నాగమల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్, మాజీ ఉపసర్పంచ్ టి. శంకర్ గౌడ్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పి. లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు వి. మురళీగౌడ్, బి. కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి. జనార్దన్ రెడ్డి, యస్. వేణుగోపాల్ రెడ్డి, కె. రాము, యం. సాయికుమార్, యస్. ఆనంద్, సి. బిక్షపతి, బి. భూపాల్ రెడ్డి, కె. లక్ష్మణ్, జి. బాబు, బి. మధుసూదన్ రెడ్డి, సి. మణిదీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశ్‌నగర్‌లో అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష



(నేటి శుభోదయ):మల్కాజిగిరి, మే 21:సీసీ రోడ్లు, నాలా మరమ్మతులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని ప్రకాశ్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు, నాలా మరమ్మతు పనుల ప్రగతిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో భాగంగా చేపడుతున్న పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల అమలులో నిర్లక్ష్యం లేకుండా ప్రతి దశను పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులను పరిశీలించిన జోనల్ కమిషనర్, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలా మరమ్మతు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌లో ఈఈ వెంకటేశ్వరులు, డీఈఈ దీపిక, ఏఈ వరుణ్ దేవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## యాప్రాల్ చెరువు కట్ట వద్ద గంజాయి ముఠాపై ఎక్సైజ్ దాడులు

### 2.5 కిలోల గంజాయి స్వాధీనం -- ఐదుగురు అరెస్ట్, ఇద్దరు పరార్



(నేటి శుభోదయ):మల్కాజిగిరి, మే 21 (..):మల్కాజిగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి రవాణా, విక్రయాలపై నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 2.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, ఎక్సైజ్ సీఐ జి. చంద్రశేఖర్ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుందరెడ్డి పర్యవేక్షణలో ఆల్వాల్ ఎక్సైజ్ బృందం బుధవారం సాయంత్రం యాప్రాల్ చెరువు కట్ట ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి దాడులు చేపట్టారు.దాడుల్లో 2.5 కిలోల ఎండు గంజాయితో పాటు రెండు ఎలక్ట్రిక్ వాహనాలు, ప్యాషన్ ప్లస్ బైక్, ఎలక్ట్రిక్ టీవీఎస్ స్కూటీ, టీవీఎస్ ఎన్‌టార్క్-125, రెండు హోండా యాక్టీవా వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో కొత్తూరు విశాల్, భోనాకల్లూరి గణేష్, బల్లెపూళ్ల తరుణ్, భిశ్వకర్మ విష్ణుకుమార్, పుప్పాల చంద్రకాంత్, సత్యరాం అరవింద్ ఉన్నారు. పరారీలో ఉన్న ఆనంద్‌తో పాటు మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.పట్టుబడిన ఐదుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్లు జి. చంద్రశేఖర్, ఎస్. కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ సంధ్యారాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లెమడుగు బాలికలకు జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు ప్రజా పాలనలో భాగంగా గురువారం ప్లే అండ్ పార్టీసిపేషన్ స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు బాలికలు అండర్ 14, అండర్ 16 విభాగాల్లో సిల్వర్ మెడల్ సాధించారని పాఠశాల పిడి బియ్యాని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ క్రీడలను డివైస్ ఓ సునీల్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్ ఫుట్బాల్ కోచ్ నోయల్ ప్రారంభించారు, క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు 23వ తారీకు బహుమతి ప్రధానం చేయ నున్నామని వారు తెలియజేశారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన బాలికలకు, సెమీఫైనల్స్ వరకు భరిలో నిలిచిన బాలురకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# రాజీవ్ గాంధీ వర్ధంతి నాయకుల ఘన నివాళి

### -ఎంపీ డాక్టర్ కడియం కావ్య. ఎమ్మెల్యేలు, కూడా చైర్మన్,




వరంగల్ ప్రతినిధి : మే 21 (నేటి శుభోదయ)దేశంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు మార్గం సుగమం చేశారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డిసిసి) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గీసుగొండ మండలం, కె.యం.టి.పీ రెసిడెన్షియల్ లేఅవుట్ గ్రామంలో 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ..భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. దేశ ఐక్యత, లౌకికవాద పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



### ప్రభుత్వం పేదరికం నిర్మూలనే తమ ప్రధాన లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.. పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అయితే, మత రాజకీయాల కోసం పనిచేసేది బీజేపీ పార్టీ అని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరుస్తారని నమ్మి కేంద్రంలో బీజేపీకి అధికారం అప్పగిస్తే, యుద్ధ పరిస్థితులను బూచిగా చూపిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని అన్నారు. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బీటీ-3 పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు

## 600 కిలోల నిషేధిత విత్తనాల స్వాధీనం -- నలుగురు అరెస్ట్



మల్కాజిగిరి కమిషనరేట్, పెద్దంబర్ పేట్,మే 21 (నేటి శుభోదయ):తెలంగాణ రైతులను మోసం చేస్తూ నకిలీ బీటీ-3 పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి విక్రయించేందుకు యత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఎస్వోటీ ఎల్బీనగర్ జోన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని సుమారు 600 కిలోల నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ఎస్వోటీ కె. మనోహర్, ఎల్బీనగర్ జోన్ డీసీపీ బి. అనురాధ ఐపీఎస్, అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్ పర్యవేక్షణలో ఎస్వోటీ ఎల్బీనగర్ బృందం వ్యవసాయ శాఖ అధికారులు, హయత్‌నగర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించింది.విశ్వసనీయ సమాచారంతో పెద్దంబర్ పేట్‌లోని పిస్తా హౌస్ హోటల్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న రెండు వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాటా నెక్సాన్ కారు, మహీంద్రా బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 10 గోనె సంచుల్లో ఉన్న 600 కిలోల నకిలీ బీటీ-3 పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు నాలుగు చక్రాల వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. అరెస్టయిన వారిని చలివెందుల రాజారాం, గోస స్వామి దాసు, అనుముల మల్లేశ్వరయ్య, కందాల చిన్న ఓబులేసుగా గుర్తించారు. పరారీలో ఉన్న రామ్‌మోహన్ రెడ్డి అనే వ్యక్తితో కలిసి నంద్యాల జిల్లా నుంచి తెలంగాణకు నకిలీ విత్తనాలను తరలించి రైతులకు అధిక దిగుబడి వస్తుందని నమ్మబలికి విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుల్లో రాజారాం గతంలో 'హరి ప్రియా సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్' వ్యాపారం నిర్వహించగా, గోస స్వామి దాసు ఇప్పటికే నకిలీ విత్తనాల కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పైలట్ వాహన డ్రైవర్‌గా వ్యవహరించి పోలీసు తనిఖీల నుంచి తప్పించుకునేందుకు సహకరించగా, ఇంకొకరు బొలెరో వాహనంలో విత్తనాలను తరలించినట్లు గుర్తించారు.నిందితుల వద్ద ఎలాంటి లైసెన్సులు, బిల్లులు, రవాణా అనుమతులు, స్టాక్ రిజిస్టర్లు లేకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.ఇలాంటి నకిలీ, నిషేధిత విత్తనాల వాడకం వల్ల పంటల దిగుబడి తగ్గిపోవడం, మొలకలు సరిగా రాకపోవడం, రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. రైతులు అప్రమత్తంగా ఉండి నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాపై విశ్వసనీయ సమాచారం అందించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.



# జె.యన్.టి.యు కే మణిహారం ప్రియదర్శిని

- జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు

- అభినందన సభలో ప్రశంసించిన ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్,అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ



1 AID R.Rithika 9.11 | AID P.Lakshmi Sharanya 8.83 | AID M.Sogandhika 8.66 | CSE K.Meghana Sri 8.7
CSE M.Joshna 8.80 | CSE M.Manisha 8.6 | CSM D.Roopa 8.38 | CSM K.Reethika 8.44
CSM MD.Kousar 8.39 | ECE B.Sindhuja 8.31 | ECE K.Mounika 7.63 | ECE M.Sindhu 7.88

ఖమ్మం, నేటి శుభోదయ ::: జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన నాలుగవ సంవత్సర రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 90 శాతం పైగా విద్యార్థులు బి.టెక్ డిగ్రీలు పొందారు. ఏ.ఐ.డి విభాగానికి చెందిన ఆర్.రితిక 9.11,యం.శరణ్య 8.83, కె.సౌగంధిక 8.7 జి.పి.ఏ సాధించారు. సి ఎస్ ఎం విభాగానికి చెందిన కె.రీతిక 8.4, యం..కౌశర్ 8.4.యస్.డి.రూప 8.4 జిపిఎ సాధించారు. సి.యస్.ఇ విభాగానికి చెందిన యం.జ్యోత్స్న 8.80,కె.మేఘన 8.7 ,యం.మనీష 8.6 జీపీఏ; సాధించారు.ఇ.సి.ఇ విభాగానికి చెందిన విద్యార్థినులు బి.సింధూజ 8.31,యం.సింధు 7.9, కె.మౌనిక 7.7 జీపీఏ; లను సాధించారు. జె.యన్.టి.యు పరిధిలో 90 శాతం బి.టెక్ డిగ్రీలు సాధించి గొప్ప ఫలితాలను అందించిన విద్యార్థులను చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకొని పని చేస్తున్న సంస్థలకు ఉపయోగపడుతూ ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,నిరంతరం నేర్చుకుంటూ ప్రగతి బాట వైపు ప్రయాణిస్తూ తల్లిదండ్రులకు, సంస్థకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని చెప్పారు. . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యా విషయానికొస్తే విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో అధ్యాపకులు నిరంతరం విద్యార్థులకు కావలసిన వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో చాలామంది విశ్వవిద్యాలయ పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించారని, అదేవిధంగా బహుళ జాతి కంపెనీలలో నియమింపబడ్డారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇష్టపడి చదివితే అనుకున్న గమ్యాలను చేరుకోవడం చాలా సులువుగా అవుతుందని తెలిపారు. మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగినట్లుగా నడుచుకుని నైతిక విలువలతో మంచి పౌరులుగా బాధ్యతగా మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు డి.రమేష్,డా.యం.వి.ఆర్,ఐ.నరసింహారావు, ఐ.అనిత ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణ నంది అవార్డు గ్రహీత

**మంద వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం - ఖమ్మం బహుజన బంధువులు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పేదలు,అనాధలు, అసంఘటిత రంగ కార్మికులకు 82 రోజులు పాటు అవిశ్రాంతంగా అన్నదానం, అల్పాహారం, పండ్లు మాస్కులు వేలాది మందికి అందించడంతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో మొగిలి ఎంటర్టైన్మెంట్ వారు సామాజిక సేవకుడు తెలంగాణ ఉద్యమ కారులు ఇండిపెండెంట్ జర్నలిస్టు మంద వెంకటేశ్వర్లు కు ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది అవార్డు అందజేయడాన్ని మహాత్మా జ్యోతిభా పూలే ఐడియాలజీసొసైటీ ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం (ప్రజావేదిక) లో వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ అధ్యక్షతన బహుజన కులాల ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డు గ్రహీత మంద వెంకటేశ్వర్లు సతీమణి మంద సుశీల కు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు ఆసఫ్ ఆలీ, పాతకోటి వెంకటేష్ , వర్కింగ్ కమటీ యూనిటీ ఆఫ్ డైవరసిటీ (స్వచ్ఛంద సంస్థ ) అధ్యక్ష కార్యదర్శులు, కత్తి నెహ్రూ గౌడ్, జాఫర్ సాబ్, గౌడ సంఘం అధ్యక్షురాలు వట్టికూటి ఉమా వర్కింగ్ కమిటీ,జానపద యుద్ధ నౌక, పమ్మి రవి అంబేద్కర్ ఐడియాలాజిస్ట్ పాగి వెంకన్న, గోవింద గురవయ్య యంగల సుధా కుమారి, మిమిక్రీ భద్రా, బొమ్మెర ముత్యం నాకిరాకంటి మెడ ముత్తయ్య జాన పద, తెలంగాణా దుందాం కళాకారులూగౌడ సంఘం, వర్కింగ్ కమిటీ, మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆకుల గాంధీ ,వర్కింగ్ కమిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రావుల హన్మాంతరావు, వెంకన్న వర్కింగ్ కమిటీ, పద్మశాలి సంఘం కమిటీ ఊరుకొండ వీరేశ్వర్ రావు, బొమ్మ వెంకట నారాయణ భద్రం,మహాత్మ జ్యోతిబా పూలే అడియాలజి సొసైటీ ఉపాధ్యక్షులు శాలివాహన సంఘం జిల్లా వర్కింగ్ సెక్రటరీ మల్లెల లక్ష్మి పతి, నర్సింహారావు ,మంగలి సంఘం హన్మాంతరావు ,కళ్యాణి మాట్లాడుతూ కరోనా కార్య సూరుడు ప్రజాసేవకుడు ఇండిపెండెంట్ జర్నలిస్ట్ మందా వెంకటేశ్వర్లు దంపతులకు బహుజన కుల సంఘాలు స్వచ్ఛందసేవా సంఘాలు అందరూ మానవత్వం తో మంద వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడారు ఘనంగా షాలువల్తో మెమోంటోలతో సన్మానంతో పాటుగా జానపద కళాకారులు ఆటపాటలతో పూలే ప్రాంగణంలో ఆహ్లాద్దకర వాతావరణం సృష్టించారు. మంద వెంకటేశ్వర్లు చేసిన విశిష్ట సేవలకు మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీవి మైండ్ గేమ్ రాజకీయాలే

## కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఆగ్రహం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో బిఆర్ ఎస్ పార్టీవి మైండ్ గేమ్ రాజకీయాలే అని కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, 44 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ లు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలో గల డివిజన్ లో గల పాలెపు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం కేవలం దుష్ప్రచారమేనని 44వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపడ్డారు.

**- గతంలో ఉన్నవాళ్లే కొత్త డ్రామాలు**

ఈ సందర్భంగా పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీలోనే ఉండి, ప్రస్తుతం తిరిగి అదే పార్టీ కండువా కప్పుకుంటున్న వారిని చూపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ మారుతున్నారంటూ సోషల్ మీడియా గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. 44వ డివిజన్ నుండి ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కూడా పార్టీ మారడం లేదని వారు స్పష్టం చేశారు. కేవలం తమ ఉనికిని చాటుకోవడానికే బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి చౌకబారు మైండ్ గేమ్‌లు ఆడుతోందని విమర్శించారు.

**- మంత్రి తుమ్మల నేతృత్వంలోనే అభివృద్ధి**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపార అనుభవంతో, ఆయన నేతృత్వంలో ఖమ్మం నగరం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు."నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరడానికి ప్రజలు, కార్యకర్తలు ఆసక్తి చూపిస్తున్నారు. అంతే తప్ప, మునిగిపోయే నావ లాంటి బిఆర్ఎస్ పార్టీలోకి ఎవరూ వెళ్లరని,ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న అవాస్తవ ప్రచారాలను, మైండ్ గేమ్‌లను మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇకనైనా తప్పుడు ప్రచారాలు ఆపకపోతే బిఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి సర్కిల్ అక్రమ నిర్మాణాల మాఫియాకు అడ్డాగా మారిందా

**టౌన్ ప్లానింగ్ వైఫల్యంతో రెచ్చిపోతున్న బిల్డర్లు**

**అనుమతులు ఒకటే.. కట్టడాలు మరోలా.. ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**వాయుపురి పరిధిలో యథేచ్ఛగా బహుళ అంతస్తులు –**

**– ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం**




నేరెడ్‌మెట్, మే 21 (సిటీ బ్యూరో):మౌలాలి సర్కిల్ పరిధి అక్రమ నిర్మాణాల కేంద్రంగా మారిందన్న విమర్శలు రోజురోజుకూ తీవ్రతరమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం, కొంతమంది సిబ్బంది చేతివాటం కారణంగా బిల్డర్లు నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల భద్రత, పట్టణ ప్రణాళిక నిబంధనలను పక్కనపెట్టి అక్రమ కట్టడాలు నిర్మాణం సాగుతున్నా అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.ప్రత్యేకించి వాయుపురి పరిధిలోని రోహిణి కాలనీ, టెలికాం కాలనీ, వినోబానగర్, బండచెరువు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస గృహాలకు మాత్రమే అనుమతులు తీసుకొని అనంతరం మూడు నుంచి నాలుగు అంతస్తుల వరకు అదనంగా నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. సెట్బ్యాక్ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ నిర్మాణాలు సాగుతుండటంతో కాలనీల్లో రహదారులు కుచించుకుపోతున్నాయి. పార్కింగ్ స్థలాలను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.బండచెరువు పరిధిలోని సింహాద్రినగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తుల భవనం నిర్మాణం బహిరంగంగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదే ప్రాంతంలో మరికొన్ని నిర్మాణాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రజావాణి, సంబంధిత విభాగాలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడం వెనుక భారీ అక్రమాల ముసుగు ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ నిర్మాణాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని వర్షాకాలంలో నీటిమునిగే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెట్బ్యాక్‌లు లేకుండా కట్టడాలు నిర్మించడం వల్ల అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం కష్టసాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. భవన నిర్మాణ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న కట్టడాలు భవిష్యత్తులో పెను ప్రమాదాలకు దారితీయొచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది.టౌన్ ప్లానింగ్ అధికారులు కార్యాలయాలకే పరిమితమై క్షేత్రస్థాయి తనిఖీలను విస్మరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది సిబ్బంది అక్రమ నిర్మాణాల యజమానులతో కుమ్మక్కై భారీగా ముడుపులు అందుకుంటున్నారన్న ప్రచారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మౌలాలి సర్కిల్‌లో అక్రమ కట్టడాల మాఫియా రెచ్చిపోతోందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు తక్షణమే జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించి కూల్చివేయడంతో పాటు బాధ్యులైన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఫోటో రైటప్స్:

1. రోహిణి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తు
2. బండచెరువులో అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు
3. ఈస్ట్ ఆనంద్ బాగ్ లో

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

**: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభం**



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా ఐదు లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకు సంబంధించినవేనని చెప్పారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలు, రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బంది లకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. ముల్కపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 22 వేల దరఖాస్తులు అందాయని, వాటిలో 14 వేల దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు. మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారు.సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం అనుమతించాలని మంత్రిని కోరారు.అటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీ-రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం "భూ భారతి" పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినట్లు చెప్పారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో పట్టా ఉండి ప్రస్తుతం పట్టాలు లేని రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. స్నేహలత, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం, ఏఎంసి లు నీరజా ప్రభాకర్, ఆనంద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరైన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: క్రూడాయిల్, సహజవాయువు ఉత్పత్తులు,ధరలు వినియోగదారులకు మరింత అందుబాటులో ఉండేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యుడిగా కొనసాగుతున్న ఎంపీ రవిచంద్ర ఇందుకు సంబంధించి గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ లో స్థాయీ సంఘం ఛైర్మన్ తట్కారే సునీల్ దత్తాత్రే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలందించడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్,వాటి సంబంధిత ఉత్పత్తుల కొరత కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో తాను వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుగు రాష్ట్రాలలో సరఫరా మెరుగుపర్చడం జరిగిందని వివరించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తరచూ పెరగడం వల్ల రవాణా ఛార్జీలు, నిత్యావసరాలు,పండ్లు, కూరగాయల ప్రభావం పడుతుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్,డీజిల్ నిల్వల్ని దిగుమతి,రవాణా,సరఫరా చేసే సందర్భాలలో వ్యర్థం కాకుండా, ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ఇబ్బడిముబ్బడిగా ధరలు పెరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ, నియంత్రణ అవసరమని ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## స్వర్ణనంది పురస్కార గ్రహీత మందాను సత్కరించిన ఆకుల గాంధీ







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర వాస్తవ్యులు,ప్రముఖ సామాజిక సేవకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, పాత్రికేయులు మందా వెంకటేశ్వర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్ణనంది పురస్కారం అందించి గౌరవించింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ప్రాంగణంలో వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అతిథిగా హాజరై వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు సన్నిహితులు పెళ్లూరి విజయ్ కుమార్,కత్తి నెహ్రూ,పమ్మి రవి,ఫాగి వెంకన్న,పద్మాచారి తదితరులు నిర్వహించగా, వివిధ ప్రజా సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు,గాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్పివి అధినేత సాదిక్ అలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రామన్నపేట 60వ డివిజన్లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో షేక్ పెంటు సాహెబ్ చలివేంద్రాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ




సంవత్సరం రామన్నపేట 60వ డివిజన్ మెయిన్ రోడ్డు పై డోర్నకల్ టు రామన్నపేట మీదుగా ఖమ్మం వచ్చే రహదారిపై చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గురువారం సాదిక్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీరును నిరంతరాయం అందించేందుకు కృషి చేసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఖమ్మం రూరల్ మండలం బాధ్యులు పేంటు సాహెబ్ నాగుల్ మీరా, జాని, అంబేద్కర్, వి ఆర్ ఓ జానీ భాయ్, రామన్నపేట గ్రామస్తులు, సారథి నగర్ ఆర్ పి వి శాఖ సభ్యులు తదితరులు పాల్గొని చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్పీవీ అధినేత సాదిక్ అలీ మాట్లాడుతూ మంచి కార్యక్రమాలు చేయాలని తలంపు ఉన్నందున నిత్యం రద్దీగా ఉండే బాటసారిలకు కూల్ కేగ్ ల ద్వారా మంచినీరు అందించడం మంచి కార్యక్రమాన్ని అందరూ చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ కృష్ణ, ఇబ్రహీం, చాంజాని, అంబేద్కర్, నాగుల్ మీరా, సుధాకర్, వెంకటేశ్వరరావు,అబ్దుల్, ఖాదర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ప్రధాని రాజీవ్ంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల వ్యాప్తంగా వర్ధంతి ని నిర్వహించారు. పైనంపల్లి లో సర్పంచ్ కుక్కల నరేష్ ఆధ్వర్యంలో చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

## ఐకేపీ కార్యాలయం వద్ద రసాభసా

- సమ్మెలో ఉన్నారు ఆఫీస్ కు ఎందుకు వచ్చారన్న ఏపీయం
- బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండన్న వీవో లు – గ్రామదీపికలువర్సెస్ గ్రామ సమాఖ్యలు – ఆరుపులు, కేకల మధ్య కార్యాలయం వద్ద ఉద్రిక్తత
పోలీసుల రంగ ప్రవేశంతో ముగిసిన వివాదం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఐకేపీ కార్యాలయం లో సీఆర్పీ లతో గ్రామ సమాఖ్య అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. విషయం తెలుసుకున్న సమ్మె లో ఉన్న గ్రామదీపికలు ఐకేపీ కార్యాలయం వద్దకు వచ్చారు. తొలుత కార్యాలయం వద్ద ఐకేపీ ఏపీయం సురేందర్బాబు ను . కలిసి మాట్లాడేందుకు వేచి ఉన్నారు. చాలా సేపటి వరకు వారిని 'కలవకుండా తన పనులు చూసుకుంటున్నారు. చివరకు గ్రామదీపికలు తమను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. మీరు సమ్మె లో ఉన్నారు. కార్యాలయం కు ఎందుకు వచ్చారు. మీతో మాకు పని లేదంటూ వారితో వాగ్వివాదంకు దిగారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మీరు సమ్మె అంటూ ఇబ్బందులు పెడుతున్నారని వారి పై మండిపడ్డాడు. దీంతో గ్రామదీపికలు కూడ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అక్కడ కు వచ్చి గ్రామ దీపికల ను చూసి నవ్వి హేళనగా మాట్లాడారు. అంతటి తో ఆగకుండా కార్యాలయం బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అంటూ హేళనగా మాట్లాడటంతో గ్రామదీపికలు నిలదీశారు. ఆరుపులు, కేకలతో కార్యాలయం దద్దరిల్లింది. ఇరువురు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఘర్షణ విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్సై సిబ్బంది తో ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. జిల్లా



అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు. వెట్టి చాకిరి చేస్తున్న తమను ఏపీయం కార్యాలయం కు ఎందుకు వచ్చారని ప్రశ్నించటం బాధకరమని పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అని సలహాలు ఇస్తూ హేళన చేయటం సరికాదని అన్నారు. గ్రామాలలో గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార 'దీక్షలు ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార దీక్షలు ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీలక్ష్మి, సుధారాణి, రేష్మ, వనజ, విజయ, లక్ష్మి, వాణి, శేషమ్మ, మమత, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## పాలెం శ్రావంతి పాలెం రంజిత్ గౌడ్ దంపతులు(రాగి అంబలి)పంపిణి

-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం
-మానవసేవ యే మాధవసేవ అంటు పాలెం శ్రావంతి పాలెం రంజిత్ గౌడ్ దంపతులు,పెళ్లిరోజు సందర్భంగా,(రాగి అంబలి)పంపిణి




నేటిశుభోదయ:తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గరపాలెం శ్రావంతి, పాలెం రంజిత్ గౌడ్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా(రాగి అంబలి) పంపిణి,చేసిన వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,కృష్ణ య్య గౌడ్,సాధక్ ఆలీ,రవి, రాఘవేంద్రర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ,,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు, నిధులు, మంత్రి పదవుల్లో న్యాయం చేయాలి

బిజెపి నాయకుడు ముకుంద నాగేశ్వర్



వికారాబాద్ మే 21 నేటి శుభోదయ :ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై సాగునీటి ప్రాజెక్టులు, నిధుల కేటాయింపులు, మంత్రి పదవుల విషయంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాలకు గోదావరి నీటిని అందించేందుకు 2008లో చేవెళ్లలో శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రాష్ట్ర విభజన అనంతరం కాళేశ్వరం పేరుతో మార్చి, మూడేళ్లలోనే పూర్తి చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆ ప్రాజెక్టు ప్రయోజనం మెదక్ జిల్లా వరకే పరిమితమైందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కృష్ణా నది జలాలను ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు రెండు లక్షల ఎనభై వేల ఎకరాలకు అందించేందుకు ప్రారంభించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 2015లో మొదలయ్యాయని, పాలమూరు జిల్లాలో సుమారు అరవై శాతం పనులు పూర్తయినా రంగారెడ్డి జిల్లాలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం, కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, ఇతర పనుల కోసం ఇప్పటివరకు నోటిఫికేషన్ గానీ, నిధుల కేటాయింపు గానీ జరగలేదన్నారు. పాలకులు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం పేరుతో, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పాలమూరు పేరుతో ప్రచారం చేస్తూ రంగారెడ్డి జిల్లాను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. నదుల ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించకపోవడం పూర్తిస్థాయి వివక్షకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కృష్ణా-గోదావరి జలాల ద్వారా సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని కోరారు. మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో కూడా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న మంత్రివర్గంలో జిల్లా నుంచి ఒక్కరికీ కూడా అవకాశం కల్పించలేదని పేర్కొన్నారు. పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి, అందులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం ఇవ్వాలని, వారిలో ఇద్దరికి వెనుకబడిన వర్గాల నుంచి ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పన్నులు, భూముల విక్రయాల ద్వారా అత్యధిక ఆదాయం అందిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం మొండిచేయి చూపుతోందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎన్ సిఈఆర్ టి పాఠ్యపుస్తకం రచయిత గా శ్రీరామ మంగాపురం వాసి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శ్రీ రామ మంగపురానికి చెందిన భూక్యా రాజాబాబు ఆంధ్రప్రదేశ్ లో సాధారణ ఉపాధ్యాయునిగా సెలక్టయి కొన్నేళ్ళు ఉపాధ్యాయ విద్యా శిక్షణ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి గత రెండు సంవత్సరాలు గా ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్ సి ఈఆర్ టి )లో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ గత రెండు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలు అనేక మార్పులు చేశారు. ఆరో తరగతి విద్యార్థులకు సంసిద్ధత కార్యాచరణ ఉపాధ్యాయులకు కరదీపికలను తయారుచేసి' ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 'విలువల విద్య'పేరుతో




పుస్తకాలకు కోఆర్డినేటర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నందు ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తక రచయితగా నియమింపబడ్డారు. మారుమూల మంగాపురం తండా వాసి ఢిల్లీ లో జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చిన రాజబాబు ను గ్రామస్తులు అభినందించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదోడి కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంత 46 వ డివిజన్ లో నివసిస్తున్న సూధగాని యాదగిరి ప్రాంకిన్సిస్ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ స్వయంగా వారింటికి వెళ్ళి పరామర్శించి లక్షల్లో ఖర్చయ్యే ఈ వ్యాధి కి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ని చూసి ఏం బాధపడకు బాబాయ్ మనకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఉన్నారు అని, యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి పరిస్థితి వివరించగా మీ కుటుంబానికి అండగా నేనున్నానంటూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో సర్జరీ చేయించి, ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలుంటే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఎల్ ఓసి ద్వారా మూడు లక్షల రూపాయలు మంజూరు చేయించి గురువారం ఆ కుటుంబ సభ్యులకు అందచేయడం ద్వారా ఆ కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు యుగంధర్. ఇంకా ఏమైనా వైద్యపరంగా అవసరం ఉంటే నేను స్వయంగా వచ్చి అక్కడి డాక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. నియోజకవర్గం తన కుటుంబంగా భావించి ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా వ్యవహరిస్తున్న తుమ్మల యుగంధర్. భవిష్యత్తులో పెద్ద నాయకుడిగా వర్ధిల్లుతాడని, పేదల పక్షపాతిగా నిలుస్తాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 46వ డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా, కష్టమొచ్చినా వెంటనే వారి కష్టాల్లో పాలు పంచుకుంటున్న లక్ష్మణ్ ను డివిజన్ ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. 24/7 పేద ప్రజల కోసం ఆలోచించే మంచి మనిషి అని తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యాక ఎల్ ఓ సి ద్వారా డివిజన్ లో 39 లక్షల రూపాయల వైద్య సహాయం అందించాడని, తుమ్మల నాగేశ్వరరావు గ ద్వారా, యుగంధర్ ద్వారా డివిజన్ లో ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న బాణాల లక్ష్మణ్ అభినందనీయుడని ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల తో పాటు డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఎంసీ చైర్మన్ యారగర్ల హనుమంత రావు, డిసిసి ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి దేవర వెంకన్న, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి వట్టికూటి వీర ప్రసాద్, నగర కాంగ్రెస్ నాయకులు మన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుని పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్



కామేపల్లి, నేటి శుభోదయ ::: కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సస్య సంరక్షణ పాటించాలి

-శాస్త్రవేత్త :శ్రీనివాస్ నాయక్-



హనుమకొండ జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ) మే 21;;-రైతులు విచ్చలవిడిగా పురుగుమందులు పిచికారి చేయడం పురుగులు కూడా వాటికి అలవాటు పడి రోగనిరోధక శక్తిని పెంచుకొని పంటలను నాశనం చేస్తున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ తెలిపారు. పెంచుకొని పంటల మీద దాడి చేస్తున్నారు రైతులు అధిక మోతాదులో రసాయనిక మందులు వాడడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు అందుకోసం రైతులు పంటల విషయంలో సస్య సంరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ కోరారు. గురువారం రోజున హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మాదారం ప్రాథమిక వ్యవసాయ సంఘంలో చైర్మన్ నల్లల లింగమూర్తి అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పంట సాగు యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పంటలలో సేంద్రియ ఎరువులు వాడాలని మొక్కజొన్న పత్తి వరి పంటలను భూమిలో కాల్చవద్దని వాటిని అలాగే దున్ని సేద్యం చేయడం వల్ల అధిక దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ శైలజ సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎల్ నినో భారీ నుంచి వ్యవసాయం గట్టేకేదెలా

**- పర్యావరణ పరిరక్షణ మాత్రమే రైతాంగానికి శ్రీ రామ రక్షగా మారుతుందా**
**- రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు మందడపు సుధాకర్**

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎరువులు రసాయనాలతో భూమి నిస్సారంగా మారితే భవిష్యత్ ఎలా అని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు మందడపు సుధాకర్ ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక దిగుబడులు కోసం హైబ్రిడ్ రకాలతో మనలో ఇమ్యూనిటీ లెవెల్స్ తగ్గడం లేదా, హైబ్రిడ్ విత్తనాలు సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా, భూమి నిస్సారంగా ఉంటే పంటలు పండించేది ఎలా? అని తెలిపారు. సుస్థిర వ్యవసాయానికి భూమి పరిరక్షణే శ్రీ రామ రక్ష, రైతు సోదరులకు నమస్కారం. హరిత విప్లవం మన దేశ వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను అధిగమించి ఆహార కొరత లేకుండా మార్చింది,కానీ వెలుగు వెనుక చీకటిలా అధిక దిగుబడులు కోసం ప్రకృతి విరుద్ధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హైబ్రిడ్ విత్తనాలు పంట ఉత్పత్తులు పెరిగినా అనేక సవాళ్లు తెచ్చింది. అధిక దిగుబడులు ఇచ్చే హైబ్రిడ్ విత్తనాలు సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఉన్నా బూడిదలో పోసిన పన్నీరు లా నిస్సారంగా మారిన భూమిలో రానున్న రోజుల్లో సాగు సవాల్ గా మారనుంది.రైతు సోదరులారా మనకు ప్రాణం ఉన్న విషయం శ్వాస ఉంటేనే ప్రాణం ఉన్నట్లుమరీ మన పొలంలో మట్టికి ప్రాణం ఉన్నట్లు మీకు తెలుసా మన పొలములో మట్టికి ప్రాణం ఉందన్న విషయం ఎలా తెలుస్తుంది అంటే తొలకరి వర్షం కురిసినపుడు పొలానికి నీళ్లు పెట్టినపుడు మట్టి వాసన వస్తుంది.ఎవరి పొలములో మట్టి వాసన రాదో ఆ పొలంలో భూమి నిస్సారంగా మారినట్లు అవుతోంది అని తెలిపారు. కూర్చున్న కొమ్మ నరుకున్నట్లు, విచ్చల విడిగా రసాయనాలు ఎరువులు వాడటం వల్ల భూమి కాలుష్యం బారిన పడి ఆ భూమి నిస్సారంగా మారి భవిష్యత్ లో ఆ రైతన్నకు ఎంతో వేదనగా మారుతుంది. జియో పాలిటిక్స్ వ్యవసాయం పై ప్రభావం ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం వల్ల హోర్మోజ్ జల సంధిలో నౌకలు నిలిచి మన దేశంలో వ్యవసాయ రంగంలో ఎంత ప్రభావం పడిందంటే ఎరువులు కొరత, డీజిల్ ధరలు పెరగడం వల్ల దుక్కి ఖర్చులు పెరిగి ఎరువులు ధరలు పెరిగి కూలీల ఖర్చులు పెరిగి సాగు ఖర్చులు పెరిగాయి. గిట్టుబాటు ధర మార్కెట్ భరోసా కలేనాప్రభుత్వం రైతు భరోసా ఇచ్చినా ఉచిత విద్యుత్ ఇచ్చినా సాగు నీరు ఇచ్చినా ఆరుగాలం రెక్కల కష్టం చేసే రైతులు తీరా పంటలు చేతికి అందాక మద్దతు ధర లేక మార్కెట్ భరోసా లేకపోతే ఏమి ఉపయోగం. కేంద్రం తీరుతో రైతులకు అవస్థలు పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసాగా నిలిచినా కేంద్ర ప్రభుత్వం మాత్రం పండిన పంటలో పూర్తిగా కొనుగోలు చేయకుండా ఆంక్షలు పెట్టడం, ప్రైస్ సపోర్ట్ స్కీం లో మొక్క జొన్న జొన్న లేక పోవడం, ఎరువులు కేటాయింపులు ప్రకారం ఇవ్వకుండా రైతులకు అనేక అవస్థలకు కేంద్ర ప్రభుత్వం కారణంగా మారింది. భూమి పరిరక్షణే శ్రీ రామ రక్ష.రైతు సోదరులారా సాగు చేయడానికి విత్తనాలు ఉన్నాాగు నీరు ఉన్నా ఎరువులు ఉన్నా సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా పెట్టుబడులు ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టినా భూమి నిస్సారంగా మారితే భవిష్యత్ లో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.పెరుగుతున్న జనాభాకు ఆహార ఉత్పత్తులు అందేలా హరిత విప్లవం బాటలు వేసినా,నేల విడిచి సాము చేసినట్లు భూమి నిస్సారంగా మారేలా మన సాగు తీరు ఉంది.ఎరువులు రసాయనాలు విచ్చల విడిగా వినియోగంతో భూమి నిస్సారంగా మారి పంట ఉత్పత్తుల్లో రసాయన క్రిమిసంహారక అవశేషాలు ప్రజారోగ్యం ప్రమాదంలో పడేసింది అని సుధాకర్ తెలిపారు. రైతులను సాగు విధానంలో చైతన్య పరిచేలా పాలకులు మారాలి.కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం



వ్యవసాయ రంగం మార్కెట్ గా మార్చారు. లాభాల కోసం భూమిని పణంగా పెడుతున్నారు. వ్యవసాయం మన దేశ జీవన విధానం, కోట్లాది మంది 65 శాతం ప్రజలకు వ్యవసాయం జీవనాధారం, కానీ పిడికెడు మంది కార్పోరేట్ కంపెనీలు కోసం హైబ్రిడ్ విత్తనాలు ఎరువులు పురుగు మందులు విచ్చల విడిగా వినియోగంతోభూమి నిస్సారంగా మారి భవిష్యత్ తరాలకు నష్టం చేస్తున్నాం అని తెలిపారు. ఎల్ నినో బారిన పడకుండా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రజా ఉద్యమంలా సాగాలి అని తెలిపారు. భూమి నీరు గాలి కాలుష్యం బారిన పడకుండా ఉంటేనే గ్లోబల్ వార్మింగ్ ప్రభావం లేకుండా ఎల్ నినో ప్రభావం లేకుండా మన దేశ వ్యవసాయ రంగం బాగుంటుంది.వెనక్కి తిరిగి చూస్తే పశువులు పెంట పొలాలకు తోలే ఎడ్ల బండ్లు, వేప కాయ దిబ్బలు చెరిపే రోజులు,తొలకరి వాన పడితే దుక్కులు సిద్ధం చేసే అరకలు, వేసవి కాలంలో చెరువు మట్టి పొలాలకు తోలే రైతులు, అలా సాగిన వ్యవసాయంపశువులు పెంట పొలాలకు తోలే ఎడ్ల బండ్లు లేవు. ఎరువులు వచ్చాయి. మిత్ర పురుగులు ఉండేలా సాగిన దేశవాళీ వంగడాలు పోయి, హైబ్రిడ్ జీఎం విత్తనాలతో రాశి గణం కానీ మనలో ఇమ్యూనిటి లెవెల్స్ తగ్గించే పంట ఉత్పత్తులు వచ్చాయి అని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం పోయి సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ టెక్నాలజీ వచ్చినా పంట దిగుబడులు పెరిగి ఎగుమతులు స్థాయికి దేశం ఎదిగినా,భవిష్యత్ లో సాగుకు సవాల్ గా మారుతుంది భూమి. అవును మనం భూమిని నిస్సారంగా మార్చి ఎవరి ప్రయోజనాల కోసం మన రైతులు రెక్కల కష్టం. మారాలి, మనం మారాలి. ప్రజా ఉద్యమంలా భూమిని పరిరక్షించక పోతే భవిష్యత్ తరాలకు ద్రోహం చేయడమే అవుతుంది అని తెలిపారు. ఎరువులు రసాయనాలు తగ్గించి ప్లాస్టిక్ భూతం లేకుండా జల కాలుష్యం లేకుండా, భూ మాతను పరి రక్షిస్తేనే మన వ్యవసాయం పచ్చగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టీ రైతులకు భరోసాగా నిలిచినా, భూమి నిస్సారంగా మారితే ఎలా సుస్థిర వ్యవసాయానికి భూమి పరిరక్షణ, మద్దతు ధర, మార్కెట్ భరోసాశ్రీ రామ రక్ష రైతు సోదరులారా భూమి పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమంలా సాగుదాం అని సుధాకర్ తెలిపారు.

# గ్రంథాలయంలో శ్రీ సరస్వతీ విగ్రహాన్నీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సీనియర్ పాత్రికేయులు సారపు రమేష్, అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటు ప్రతి ఒక్కరికి భవిష్యత్తును ఇచ్చేవి గ్రంథాలయాలు. గ్రంథాలయ పాలకమండలి అధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సభా కార్యక్రమం . గ్రంథాలయ ఆవరణలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 21:గ్రంథాలయాలు దేశాన్ని అభ్యున్నతి వైపు నడిపించే విజ్ఞాన భాండాగారాలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని గ్రేడ్ వన్ శాఖా గ్రంథాలయంలో శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారపు రమేష్ అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంధాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆనాడు స్వతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యవంతులను చేయడం మొదలుకొని నేటిదాకా ఎందరో యువకులకు విజ్ఞానాన్ని అందించి తద్వారా వారు ఉన్నత స్థానాల్లో కొలువుతీరేలా చేసిన చరిత్ర గ్రంథాలయాలకు ఉందని ఆయన అన్నారు. ప్రజలకు విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలు దశాబ్దాల కాలంగా ప్రజలకు విలువైన సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా షాద్ నగర్ గ్రంథాలయం కూడా పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు మొదలుకొని అందరికీ అన్ని రకాల విజ్ఞాన పుస్తకాలను అందజేస్తుందని ప్రశంసించారు. ప్రస్తుతం గ్రంథాలయ చైర్మన్ గా ఉన్న మదన్మోహన్ రెడ్డి ఈ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి వైపు ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువకులకు గ్రంథాలయాల అవసరం ఎంతగానో ఉంటుందని, వారి అవసరానికి తగ్గట్టుగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయాలకు మొదటి నుంచి దాతల సహకారం కూడా ఎంతో ఉందని, షాద్ నగర్ గ్రంథాలయానికి కూడా ఎంతోమంది దాతలు పుస్తకాలను అందించారని గుర్తు చేశారు. ఈ గ్రంథాలయానికి సంబంధించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో పాలకవర్గం సమాలోచనలు చేసి తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా తన సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

### పదవులు తీసుకుని పళ్ళు ఇకలించవద్దు

నాయకులు ఈ రంగంలోనైనా ఉత్సాహంగా పదవులు తీసుకోవడం మాత్రమే కాదు, ఆ పదవుల్లో తమదైన ముద్ర వేసేలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో తమ గుర్తింపు చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాలో నాయకులకు తరదైన షేర్లు చురకలు అంటించారు.

పదవులు తీసుకోవడానికి పోటీ పడుతూ ఉంటారని పదవులు తీసుకున్నాక పళ్ళు ఇకల పెడతారని వ్యంగ్య అస్త్రాలు సంధించారు. పదవులు తీసుకుని వాటికి న్యాయం చేసినప్పుడే మంచి ఫలితము రాబట్టవచ్చని సూచించారు. పదవులు తీసుకుని ఉత్సవ విగ్రహాల మాదిరి ఉండకూడదని ఎమ్మెల్యే శంకర్ కొందరు నాయకులకు సూచించారు. లైబ్రరీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకుడు రఘునాథ్ యాదవ్ కూడా గ్రంథాలయానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వెల్జెర్ల గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు సర్పంచ్ బాబు నాయక్ ఉత్సాహంగా ఉన్నారని గ్రంథాలయాన్ని అక్కడ ఏర్పాటు చేసేందుకు పూర్తి సహకారం అందించాలని సభలో గ్రంధాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారాపు రమేష్ అనంత లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే శంకర్ తదితర అభివృద్ధి సన్మానించింది.

### రాజీవ్ గాంధీకి నివాళి

షాద్ నగర్ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళిని ఘనంగా జరిపింది. స్థానిక



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి క్యూసెట్ శ్రీనివాస్ నక్క బాలరాజు వీరేష్ కుమార్ జూపల్లి చంద్రశేఖర్ సింగపాక అనిల్ అల్వాల దర్శన్ గౌడ్ నీళ్ల రవీందర్ గౌడ్ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు ఆర్ శ్రీకాంత్, ఫయాజ్ కాట్న రాజేష్ తూము కృష్ణారెడ్డి చీపురి శివరాములు యాదవ్ ఆలంపల్లి రాజు గౌడ్ అక్రమ్ రవి నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ , జెపి జయప్రకాష్, దాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# యువ రాజకీయాలకు నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ..

**టి పి సి సి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శభారతదేశ యువతకు రాజకీయాల్లో కొత్త దిశానిర్దేశం చేసిన మహానేత, ఆధునిక భారత నిర్మాణ శిల్పి, మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు.మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కేఫ్ సమీపంలో నాయకులు రవి కుమార్ నాయీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ యువనాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికాం, ఐటీ రంగాలకు పునాదులు వేయడం, కంప్యూటరైజేషన్‌కు శ్రీకారం చుట్టడం వంటి నిర్ణయాలు దేశ భవిష్యత్తును మలిచాయి" అని పేర్కొన్నారు.అదేవిధంగా మహిళా సాధికారత, సమ్మిళిత విద్య, సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమాలు, శాంతి ఒప్పందాల అమలు వంటి అనేక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,బాష్పాక యాదగిరి,నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వర్ రావు,శేఖర్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,ప్రభాకర్ రెడ్డి,కనకమామిడి నరేందర్ గౌడ్,రాములు గౌడ్,నర్సింహ గౌడ్,మిరియాలప్రీతం,రాజేష్,శివకుమార్,విష్ణు, పద్మరావు,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,వెంకట్ రెడ్డి,సాదిక్,జావేద్,రామచందర్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,గోపాల్ నాయక్,శంకర్ గౌడ్,చిన్న,కార్తీక్ గౌడ్,రిజ్వాన్,అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# 'మీ సురక్ష'తో భద్రత మరింత బలోపేతం


**శక్తినగర్ కాలనీలో కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించిన ఏసీపీ యాదగిరి రెడ్డి**
**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన**




నేరేడ్ మేట్, మే 21 (నేటి శుభోదయ):ప్రజల భద్రత, కాలనీల్లో నేర నియంత్రణ, సైబర్ మోసాల నివారణ లక్ష్యంగా మల్కాజిగిరి పోలీసు శాఖ చేపడుతున్న 'మీ సురక్ష' కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ నేరేడ్మెట్ పరిధిలోని శక్తినగర్ కాలనీలో గురువారం సాయంత్రం కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించారు. మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాలనీవాసులతో పోలీసులు ముఖాముఖిగా మాట్లాడి భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పనిచేసే పని మనుషులు, డ్రైవర్లు, కేర్ టేకర్లు, వాచ్‌మెన్లు తదితరులను తప్పనిసరిగా 'మీ సురక్ష' కార్యక్రమంలో నమోదు చేయించాలని సూచించారు. వారి పూర్తి వివరాలు పోలీసు శాఖ వద్ద నమోదైతే నేరాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కాలనీల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.అదేవిధంగా ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై కాలనీవాసులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని, ఫేక్ లింకులు, నకిలీ కాల్స్, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద కాల్స్ లేదా ఆన్‌లైన్ మోసాలు ఎదురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం అందించాలని తెలిపారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు కాలనీవాసులు, యువత, మహిళలు పోలీసులతో సమన్వయం కలిగి ఉండాలని అధికారులు సూచించారు. కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి వేళల్లో అప్రమత్తత, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమాచారం ఇవ్వడం వంటి అంశాలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సై రమేష్, కాలనీ అధ్యక్షుడు నర్సింగరావు, కాలనీవాసులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ నిధులు దుర్వినియోగం చేసిన ఫైనాన్స్ హెడ్ అరెస్ట్

**రూ.7.90 కోట్ల నిధులను వ్యక్తిగత ఖాతాకు మళ్లించినట్లు ఆరోపణలు. డిసిపి శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ, ముందు నిందితుడిని ప్రవేశపెట్టిన కొత్తూరు సీఐ నరసయ్య**




,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయం ప్రతినిధి, మే 21:రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండల పరిధిలోని సి.ఎం.టి.ఎల్ సమీపంలోని తీగాపూర్ గ్రామంలో ఉన్న ఆర్‌ఎం కన్వర్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఫైనాన్స్ ఉ అకౌంట్స్ హెడ్ పనిచేస్తున్న హన్మండ్ల లక్ష్మణ్‌ను కొత్తూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు సంస్థకు చెందిన రూ.7,90,27,915/- (ఏడు కోట్లు తొంభై లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు) నిధులను మోసపూరితంగా తన వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి అనంతరం ఆ మొత్తాన్ని షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల రూపంలో వినియోగించినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం సంస్థ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొత్తూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు బ్యాంకు ఖాతాల వివరాలు పెట్టుబడుల అంశాలపై పోలీసులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారుఅదుపులోకి తీసుకున్న నిందితుడిని నేడు గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

# ఒక సీఎం రాయిని పాతారు.. ఒక సీఎం మొక్కలు నాటారు..

**అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..**
**కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..**
**కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..**
**ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..**
**మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..**
**కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 21 :దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు.. ఐదు జలాశయాలను పూర్తి చేశారు.. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక, వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని, ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని, అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పుడు జిల్లా మంత్రి, జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు.

# అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్

గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ :చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఉదయం తొందరగా పనులకు వెళ్లాలని సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదాగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకునేల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు, మరియు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అలాగే పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు, తారాచంద్, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యరెడ్డి, రామన్ గౌడ్, తదితరులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:శేరిలింగంపల్లి నియోజకవర్గం మదినగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ , వారి మిత్ర బృందం తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జాజి రావు, శ్రీను, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.ఈ మహోత్సవానికి రమేష్ ముదిరాజ్ గ్రామస్తులు మరియు దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## సభ్యత్వ నమోదు, సార్ లో భాగస్వాములు కావాలి

– బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్, నరసింహ



వరంగల్ ప్రతినిధి : మే 21 (నేటి శుభోదయ):బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదులో, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) ప్రక్రియలో ముఖ్య కార్యకర్తలందరూ భాగస్వామ్యం కావాలని ఆపార్టీ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, ముదుసు నరసింహ కోరారు. గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల గ్రామంలో పార్టీ సీనియర్ నాయకురాలు నాగనబోయిన మాధవి, గ్రామ మాజీ అధ్యక్షుడు సౌరం కళ్యాణ్ ల అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేతిరి రాజశేఖర్, ముదుసు నరసింహ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుమాముల గ్రామంలోని 115,116 బూత్ లో పార్టీ స్థితిగతులపై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ఆన్ లైన్ సభ్యత్వ నమోదును పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం 115వ బూత్ ఇంచార్జీగా ముదుసు నరసింహ 116వ బూత్ ఇంచార్జిగా ఎస్ డి అఫ్జల్ ను నియమించారు. సమావేశంలో పార్టీ నాయకులు పత్రి రాజా పోషాలు, పత్రి సుభాష్, రాజమౌళి, సుధాకర్, పెకటనోజు వీరాచారి, ఏలియా, ప్రభుదాస్, లక్ష్మీ, రాజు, సునీల్, ఆంధ్రయ, మహేష్, వినయ్, కుమారస్వామి, అజయ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐ.డీ.ఓ సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శు క్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నారు.ఇప్పటికే గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించగా,జిల్లా స్థాయి సమావేశాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గ నిర్దేశంలో అధికారులు ఏర్పాట్లు చేశారు.ఉదయం 10.00 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా,ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కానున్నారు.తుది ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి గీత క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

## కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్‌గా యెన్నం శ్రీధర్ రెడ్డి ఎన్నిక



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలం కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా ఎన్నికైన యెన్నం శ్రీధర్ రెడ్డి గారికి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల స్థానికంగా ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతుల సమస్యలను అర్థం చేసుకుని వారికి అండగా నిలిచే నాయకత్వం యెన్నం శ్రీధర్ రెడ్డి గారిదని కొనియాడారు. సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన నాయకత్వంలో కొత్తపేట పీఏసీఎస్ మరింత అభివృద్ధి సాధించి రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# గ్రామాలలో ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం ఎత్తివేతకు అంగీకారం

కలెక్టర్ చొరవతో కుదిరిన సయోధ్య

రాష్ట్రంలోనే తొలిసారిగా సర్పంచ్ లు,ట్రాన్స్ జెండర్లతో సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో ఇటీవల ట్రాన్స్ జెండర్ల రాకపై గ్రామ కమిటీలు నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం విషయమై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి మానవతా దృక్పథంతో స్పందిస్తూ సమస్యకు పరిష్కారం చూపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ట్రాన్స్ జెండర్లు,గ్రామ సర్పంచ్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.సిరికొండ మండలం మైలారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనతో పాటు మరికొన్ని గ్రామాల్లో జరిగిన ఉదంతాలపై ఎంతో సంయమనంతో కలెక్టర్ ఇరు వర్గాల వాదనలు విన్నారు.వివాహాది శుభకార్యాలు,గృహ ప్రవేశాలు,వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయాలలో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే అనుచిత ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల సర్పంచ్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ట్రాన్స్ జెండర్ల వేషధారణలో కొంతమంది నకిలీలు సైతం వస్తున్నారని,వారి వల్ల మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు.అందువల్లే గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.అయితే ఈ బహిష్కరణ నిర్ణయాల వల్ల తాము గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని,తమ గౌరవానికి భంగం కలుగుతోందని,జీవనోపాధి కోల్పోయామని ట్రాన్స్ జెండర్లు ఆవేదన వ్యక్తం చేశారు.తమ వేషధారణలో కొంతమంది నకిలీలు వ్యవహరిస్తున్న అసంబద్ధ వైఖరి కారణంగా తమపై ఆంక్షలు విధించడం భావ్యం కాదని ఆవేదన వెలిబుచ్చారు.ఇరువర్గాల వాదనలు విన్న మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సయోధ్య కుదిర్చారు.నకిలీల బెడదను నివారించేందుకు అర్హత కలిగిన వాస్తవంగా ట్రాన్స్ జెండర్లు అయిన వారికి సమగ్ర నిర్ధారణ చేసి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ ఐ.డీల ద్వారా నకిలీలను



సులభంగా గుర్తిస్తూ,వారి బెడదను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే ట్రాన్స్ జెండర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు బలవంతపు వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని,ఇష్టపూర్వకంగా ఇచ్చినది తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లకు హితవు పలికారు.సమాజంలో అనేక మంది ట్రాన్స్ జెండర్లను శివాసత్తులుగా కొలుస్తూ,తమకు తోచిన మేరకు డబ్బులు ఇస్తుంటారని,ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని హితవు పలికారు.ఇకపై ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు.ఇందుకు ట్రాన్స్ జెండర్లు అంగీకరిస్తూ,ఇకపై తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో గ్రామాలలో వారి రాకపై నిషేధం విధిస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు,ఫ్లెక్సీలను తొలగించి,ఆంక్షలను ఎత్తివేసేందుకు గ్రామ సర్పంచ్ లు అంగీకారం ప్రకటించారు.ఎంతో సున్నితమైన సమస్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ చూపి తనదైన శైలిలో పరిష్కరించడం పట్ల ట్రాన్స్ జెండర్లు,సర్పంచ్లు జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్,డీ.డబ్ల్యూ.ఓ పద్మ,ఏ.ఓ రాజబాబు,డీఎల్పీఓలు,ట్రాన్స్ జెండర్లు,ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం తుదిదశ పనులను పరిశీలించిన కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 21 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు.తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను,వాటి నాణ్యతను పరిశీలించారు.చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని,జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచించారు.తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి,సకాలంలో



అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ,ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయన్న,జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య,ఈ.ఈ వీరానంద్,మెప్మా ఏపీడీ మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# నేడు ఎమ్మెల్యే చేత చెక్కుల పంపిణీ..

హనుమకొండ జిల్లా జిల్లా ప్రతినిధి :నేటి శుభోదయ (ఆత్మకూర్ )మే 21; పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేత నేడు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ జరగనున్నది. శుక్రవారం ఉదయం 9 గంటలకు పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల నడికూడా, ఆత్మకూరు, దామెర మండలాల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరగనున్నది.

# డిజే సౌండ్ చాలా ప్రమాదకరం,జాగ్రత్త



ఖమ్మం, తల్లాడ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో ఇటీవలే డీజే విపరీతమైన శబ్దం కారణంగా ఒక యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్న సంఘటన తీవ్ర కలకలం రేపింది.?తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని జరిగిన ఒక పెళ్లి వేడుకకు సదరు యువకుడు హాజరయ్యాడు. వివాహ ఊరేగింపులో భాగంగా అక్కడ భారీ శబ్దాలతో కూడిన డీజే సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు.?డీజే నుండి వస్తున్న హై-డెసిబెల్ శబ్దాల హోరుకు మిగతా యువకులతో కలిసి ఆ యువకుడు కూడా ఎంతో ఉత్సాహంగా డ్యాన్స్ వేశాడు, అయితే డీజే స్పీకర్ల నుండి వచ్చిన విపరీతమైన సౌండ్ బేస్ కు యువకుడి శరీరం తట్టుకోలేకపోయింది. డ్యాన్స్ చేస్తూనే ఒక్కసారిగా తల పట్టుకుని అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లి కుప్పకూలిపోయాడు.తీవ్ర అస్వస్థతకు గురైన యువకుడిని కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు ఎం ఆర్ ఐ స్కానింగ్ నిర్వహించగా, డీజే విపరీతమైన శబ్దాల ఒత్తిడి కారణంగా మెదడులోని రక్తనాళాలు చిట్లి, రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారణ అయింది.యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ఇలాంటి సంఘటనలు డీజే శబ్దాల వల్ల కలిగే ప్రాణాంతక నష్టాలను మరోసారి హెచ్చరిస్తున్నాయి. వివాహాలు, పండుగల ఊరేగింపుల్లో విపరీతమైన శబ్దాలు చేసే డీజేలకు యువత, చిన్నపిల్లలు, గుండె జబ్బులు ఉన్నవారు వీలైనంత దూరంగా ఉండటం మంచిదంటున్నారు వైద్యులు చెబుతున్నారు.

# దేశ ప్రజల హృదయాల్లో నిలిచిన రాజీవ్ గాంధీ,

-రూ" 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహం

– పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి : మే 21 (నేటి శుభోదయ):దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పరిధిలోని రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో కూడా నిధులు దాదాపు రూ" 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు పార్క్ అభివృద్ధి పనులకు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆయూబ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు,దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ నిరంతరం పనిచేశారన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని, రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో మెరుగైన వసతులతో కూడిన ఆధునిక మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో కూడా నిధులు దాదాపు రూ"60 లక్షలతో విగ్రహానికి మరియు పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశారన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని చరిత్రను తిరగరాసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ కుటుంబం త్యాలగ కుటుంబం అని, దేశ సమగ్రతకు, సమానత్వానికి పోరాటం చేశారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అనంతరం భూ నిర్వాసితులకు గృహ నిర్మాణం కోసం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసారన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణం, 11 కె.వి 3 ఫేజ్ 5 వైర్ ఎల్టీ లైన్స్, కొత్త ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు

– జూన్ 16 వరకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

– సాయంత్రంలోగా ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రభుత్వ హామీ

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల పునరుద్ధరణ, గడువు పొడిగింపులో జాప్యంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన వెకేషన్ బెంచ్, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంపై ప్రశ్నలు సంధించింది.అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు హాజరై మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూన్ 16 వరకు పొడిగిస్తామని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సాయంత్రంలోగా జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు, అక్రిడిటేషన్ సమస్య కేవలం పిటిషనర్లకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించింది. ఇప్పటికే మే 31లోపు ప్రక్రియ పూర్తి చేస్తామని డివిజన్ బెంచ్ ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అనంతరం కోర్టు ఆదేశాలతో జూన్ 16 వరకు గడువు పొడిగించబడిందని గుర్తు చేసింది.అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపులో జాప్యం కారణంగా జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిటిషనర్ల తరపు న్యాయవాది బర్కత్ అలీ ఖాన్ కోర్టుకు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయం, అధికారిక సమావేశాలు, ప్రెస్ బ్రీఫింగ్‌లకు హాజరుకావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇది పాత్రికేయుల వృత్తి స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులపై ప్రభావం చూపుతోందని వాదించారు.జీవో 252 మరియు దాని సవరణలను సవాల్ చేస్తూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సహా పలువురు హైకోర్టును ఆశ్రయించారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 16, 2026కు వాయిదా వేసింది.

# రేపటి నుంచే జీలుగు విత్తనాల పంపిణీ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )మండల పరిధిలోని రైతన్నలకు ముఖ్య గమనిక. సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (రావూజు) కార్యాలయంలో రేపు, అనగా 22-05-2026 (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి జీలుగు విత్తనాల పంపిణీ ప్రారంభం కానున్నట్లు రావూజు సీఈఓ మొట్టల గిరిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.30 కిలోల జీలుగు విత్తనాల బస్తా ధర: రూ. 2,453/- విత్తనాలు కావలసిన రైతులు ముందుగా తమ పరిధిలోని రైతు వేదికను సందర్శించాలి.అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ అధికారి (ఏఓ) లేదా ఏఈఓ (రావూజు) ద్వారా ఆన్‌లైన్‌లో తమ పేరున విత్తనాల సంచులను తప్పనిసరిగా బుక్ చేసుకోవాలి.ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే సొసైటీ కార్యాలయంలో విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుంది.కాబట్టి, మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముందుగానే ఆన్‌లైన్ బుకింగ్ పూర్తి చేసుకుని విత్తనాలు పొందాలని సీఈఓ గిరిరాజ్ కోరారు.

# ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి -ప్రత్యామ్నాయంగా బయో కవర్లు వాడాలి

– మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్..



వరంగల్ ప్రతినిధి మే 21 (నేటి శుభోదయ)ప్లాస్టిక్ వాడకం వలన మన ఆహార సరఫరాకు మరియు మన జీవన నాణ్యతకు ముప్పు కలిగిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు.గురువారం నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్ లోని ఏఎస్ఆర్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం మానవ మరియు జంతు అవయవాలలో అనేక రకాల వ్యాధులకు కారణమైంది. క్యాన్సర్, కంటి అసౌకర్యం, దృష్టి కాలుష్యం వంటివి నష్టాలను చేకూర్చే ప్రజలకు అవగాహన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పురపాలక మున్సిపల్ సంఘం నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మరియు కమిషనర్ కాటం భాస్కర్ విచ్చేసి పట్టణంలోని విమల టిఫిన్ సెంటర్ లో ఆరోగ్యానికి హాని చేయని బయో కవర్ల ను మున్సిపల్ చైర్ పర్సన్ ను మరియు కమిషనర్ వారికి అందించారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..పట్టణ ప్రజల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో ఆ తర్వాత ప్రజల్లో కొంత మార్పు మొదలైందని,ప్లాస్టిక్ కవర్లకు బదులు బయోడిగ్రేడబుల్ కవర్ల ను వాడుతూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన అన్నారు..ప్లాస్టిక్ రహిత నర్సంపేటగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు..అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు ప్లాస్టిక్ ప్లేట్స్ ,కవర్లలో వేడివేడి ఆహారం తినవద్దని,అనారోగ్య సమస్యల తో పాటు క్యాన్సర్ బారిన పడవద్దని అన్నారు.. ఏర్పాటు చేసిన బయో ఆరోగ్య కవర్లు వాడుతూ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ నవీన్,కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్,మరియు జాతీయ గుర్తింపు గల ఉప్పులయ్య హోటల్ యజమాని శ్రీనివాస్,కస్తమర్లు తదితరులు పాల్గొన్నారు

